APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | ఆదివారం | 26-01-2025 | సంపుటి : 15 | సంచిక : 193 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి



అర్బన్ మావోయిజం ప్రమాదకరం..

2లో



ప్రతి అవినీతి వెనక గంగుల హస్తం

2లో

# తెలంగాణలో మరో సంచలనం



- కొత్త రాజకీయ పార్టీ!!
- పురుడు పోసుకునే అంశంపై పాలిటిక్స్?
- 60 శాతం కంటే ఎక్కువ ఉన్న మా జాతి ప్రత్యేకంగా రాజకీయ ప్రణాళిక
- ఫిబ్రవరి 2న వరంగల్ ఆర్ట్స్ కాలేజీగ్రౌండ్స్ లోబీసీయుద్ధభేరి!
- బీసీ యుద్ధభేరి వేదికగా ఎలాంటి ప్రకటన రాబోతుందన్న ఉత్కంఠ?

**చెన్నూరి అన్వేషి, బ్యూరోచీఫ్ నీలగిరివార్త :** తెలంగాణరాజకీయాలు రోజురోజుకు మరింత ఆసక్తిని పెంచుతున్నాయి. రాబోయే అసెంబ్లీ ఎన్నికల కోసం ప్రధా న పార్టీలు ఇప్పటి నుంచే ప్రణాళికలు రచించుకుం టున్నాయి. మరోసారి అధికారం తమదేనంటూ కాంగ్రెస్ ప్రజాక్షేత్రంలో సంక్షేమ పథకాలతో దూసుకుపో తుంటే, కాంగ్రెస్ ను గద్దె దించి ఆ స్థానం కైవసం చేసుకోవాలని కమలం పార్టీ స్కెచ్ వేస్తోంది. ఇక ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలతో తమకు ప్రజల్లో కలిసి రాబోతున్నదన్న అంచనాల్లో బీఆర్ఎస్ లెక్కలు వేసుకుంటోంది. ఈ క్రమంలో ప్రధాన పార్టీలన్ని తమరాజకీయ అస్త్రాలన్నీ సిద్ధం చేసుకుంటుండగా ఇప్పుడు కొత్త రాజకీయ పార్టీ పురుడు పోసుకునే అంశం స్టేట్ పాలిటిక్స్ లో జోరుగా చర్చకు వస్తోంది. బీసీ నినాదంతో త్వరలోనే కొత్త రాజకీయ పార్టీ పురుడుపోసుకోబోతుందన్న చర్చ మ-రోసారి హాట్ టాపిక్ గా మారింది. 60 శాతం కంటే ఎక్కువ ఉన్న మా జాతి ప్రత్యేకంగా రాజకీయ

మిగతా 2వ పేజీలో...



# భూభారతి ఎప్పుడొస్తది!

- గవర్నర్ సంతకం అయి రెండు వారాలైనా కదలని కార్యాచరణ
- నోటిఫికేషన్ తేదీపై లేని క్లారిటీ
- టెక్నికల్‌గా అప్‌డేట్ కాని వైనం
- రూల్స్ రూపకల్పన ఏది? సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ ఎప్పుడో!
- చట్టం వచ్చి రోజులు గడుస్తున్నా ఇంకా అమలులోనే ధరణివైబ్ సైట్
- అమల్లోకి రాని భూభారతి చట్టం మొద్దు నిద్రలోనే సర్కార్
- చట్టం తేవడానికి ముందే నాడు సిద్ధమైన ధరణి పోర్టల్
- భూభారతి పోర్టల్ అమలుకు సిద్ధం కాని సర్వర్
- రైతుల సమస్యల పరిష్కారానికి సత్వరమే చర్యలు చేపట్టాలి
- రాష్ట్ర రైతుసంఘం ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ డిమాండు




**చెన్నూరి అన్వేషి, బ్యూరో చీఫ్ నీలగిరివార్త :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పినట్లు గానే ధరణిని బంగాళఖాతంలో వేశారు కానీ భూభారతిని మాత్రం సకాలంలోఅమల్లోకి తీసుకురాలేక పోయారు. డిసెంబర్ 18వ తేదీన అసెంబ్లీలో, 20వ తేదీన మండలిలో ఏకగ్రీవంగా ఆమోదించిన చట్టాన్ని కారణం ఏమిటో? కానీ ప్రభుత్వం డిసెంబర్ 31వ తేదీన గవర్నర్‌కు పంపింది. అసెంబ్లీ ఉభయ సభలు ఆమోదించిన చట్టాన్ని పరిశీలించిన గవర్నర్ 2025 జనవరి 9వ తేదీన ఆమోదించి, రాష్ట్ర ప్రభుత్వానికి పంపించారు. ఆ తరువాత గెజిట్ విడుదలైంది. ఇది జరిగి రెండు వారాలు కావస్తున్నా రూల్స్‌ను సర్కారు ఇంత వరకు విడుదల చేయలేక పోయింది. అసలు నోటిఫై తేదీని ఇప్పట్లో ప్రకటిస్తారా? అన్న సందేహాలు కూడా వెలువడుతున్న పరిస్థితుల్లో ప్రశ్నార్థకమైన నేపథ్యం. భూభారతి చట్టాన్ని అమలు చేయాలంటే రూల్స్ రావాలి. వాటికి అనుగుణంగా సాఫ్ట్ వేర్‌లో తగిన మా-ర్పులు చేయాలి. కానీ ఆదిశగా ప్రయత్నాలు జరుగడం లేదన్న సందేహాలు సర్వత్రా వెలువడుతున్న నేపథ్యం.ఉన్న వెబ్ సైట్‌నే వీరు సక్రమంగా నిర్వహించడం లేదు. ఫలితంగా స్లాట్ బుకింగ్‌కు గంటల తరబడి వెయిట్ చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతున్నదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్న పరిస్థితి.

**భూభారతి పోర్టల్ అమలుకు సిద్ధం కాని సర్వర్**

భూ భారతి పోర్టల్ అమలుకు సర్వర్ సిద్ధం కాలేదని తెలుస్తోంది. దీంతో ప్రస్తుతం భూమి రికార్డులు, క్రయ విక్రయాలన్నీ ధరణి పోర్టల్‌లోనే నడుస్తున్నాయి.దీంతో భూ భారతి చట్టంతోవచ్చిన మార్పు ఏమిటన్నది రైతులకు తెలియని పరిస్థితి. కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉండగా ధరణి అక్రమాలపై పోరాటం చేసింది. ధరణిలోజరిగినఅక్రమాలే ఆయుధం గా చేసుకున్న కాంగ్రెస్ పార్టీ రైతు డిక్లరేషన్ ప్రకటించింది. తమ పార్టీ అధికారంలోకి రాగానే ధరణిని బంగాళాఖాతంలో వేస్తామని పీసీసీ అధ్యక్షుడి హోదాలో రేవంత్ రెడ్డి ప్రకటించారు. నమ్మిన ప్రజలు గెలిపించారు. కానీ భూ భారతి చట్టం తీసుకురావడానికి కాంగ్రెస్ పార్టీకి ఏడాదిదాటిన తర్వాతే సాధ్యమైంది చట్టం అయితే తీసుకొచ్చారు కానీ నేటికి ధరణి పోర్టల్‌నే అమలులో ఉంచారు.

**చట్టం తేవడానికి ముందే గతంలో సిద్ధమైన ధరణి**

ధరణి చట్టం తీసుకొచ్చే నాటికి గత బీఆరెస్ ప్రభుత్వ ధరణి పోర్టల్‌ను, సర్వర్‌ను సిద్ధం చేసుకున్నది. ఆ తరువాతనే చట్టాన్ని అమలులోకి తెచ్చింది. ధరణి చట్టం రావడానికి కొద్దిరోజులముందు రికార్డులన్నింటినీ ఫ్రీజ్ చేసింది.ఐతే ధరణికి మందు కేంద్రప్రభుత్వ రంగ సంస్థ అయిన ఎన్ఐసీ చేతిలో వెబ్‌సైట్ నిర్వహణ ఉండేది. రికార్డులు పక్కాగా ఉండేవి. కానీ గత టీఆర్ఎస్

మిగతా 2వ పేజీలో...

# అనవసర చిల్లర రాజకీయాలు మానుకో రేవంత్

- విరుచుకుపడిన బీఆర్ఎస్ సీనియర్ నేత డాక్టర్ దాసోజు శ్రవణ్
- సీఎంగా రాష్ట్రంలో హుందాతనంతో వ్యవహరించు.
- ఆ హెూర్డింగు నీ చిల్లర రాజకీయాలకు పరాకాష్ఠ



**బ్యూరో చీఫ్ - నీలగిరివార్త :** రేవంత్ రెడ్డి,ఆయన బృందం ఏర్పాటు చేసినహెూర్డింగ్‌పై. బీఆర్ఎస్ పార్టీ నాయకుడు డాక్టర్ శ్రవణ్ దాసోజు తీవ్రఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ హెూర్డింగ్ కేవలం కుత్సిత రాజకీయాలకు ప్రతీకగా మారడమే కాకుండా, కేసీఆర్,కేటీఆర్ పై నిరాధారమైన నిందారోపణలకు దారితీస్తోందని అన్నారు. ఈ చర్యనురేవంత్ రెడ్డి గౌరవహీనత పనితీరు లోపం,తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునే ప్రయత్నంగా డాక్టర్ శ్రవణ్ అభివర్ణించారు. ఇది తెలంగాణ ప్రజలను తప్పుదారి పట్టించే ఒక చీప్ ప్రొపగాండా. ముఖ్యమంత్రి సా-థ్యిలో ఉండి ఇలాంటితక్కువస్థాయి రాజకీయాలు చేయడం దురదృష్టకరమని ఆయన విమర్శించారు. దావోస్ సమ్మిట్ 2025 లో రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం తెలంగాణ రాష్ట్ర గౌరవాన్ని

మిగతా 2వ పేజీలో...

# నేటి నుంచే ఆ నాలుగు పథకాలు!

- గ్రామసభల్లో వచ్చిన దరఖాస్తుల ఆధారంగా లబ్ధిదారుల ఎంపిక
- అర్హుల్లో ఒక్కరికి అన్యాయం జరగొద్దు..అనర్హులకు చోటు దక్కొద్దు
- పథకాల అమలుపై అధికారులు, మంత్రులతో సిఎం రేవంత్ సమీక్ష
- గ్రామానికో అధికారి చొప్పున పథకాల అమలుకు ఆదేశాలు



**హైదరాబాద్- నీలగిరివార్త :** గతంలో హామీ ఇచ్చిన విధంగా ఆదివారం నుంచి నాలుగు కొత్త పథకాలు ప్రారంభిస్తామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల పంపిణీ పథకాలను ప్రారంభించనున్నట్లు చెప్పారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో మంత్రులు, అధికారులతో ఆయన పథకాల అమలుపై సమీక్ష నిర్వహించారు. సంక్షేమ పథకాల అమలుపై చర్చించారు. గ్రామాల్లోని లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిజమైన లబ్దిదారుల్లో ఏ ఒక్కరికీ అన్యాయం జరగవద్దని సూచించారు. అనర్హులకు లబ్ది చేకూరిస్తే ఆయా అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు నాలుగు పథకాలను తెలంగాణ సర్కార్ లాంఛనంగా ప్రారంభించనుంది. హైదరాబాద్ మినహా రాష్ట్రంలోని అన్ని మండలాల్లో మండలానికో గ్రామాన్ని ఎంపిక చేయాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించింది. నాలుగు పథకాలకు ఒక్కో

మిగతా 2వ పేజీలో...



## కేసీఆర్‌కు సోదరి వియోగం

- ఆడపడుచు సకలమ్మ మృతి
- నివాళి అర్పించిన కెసిఆర్ తదితరులు

2లో



## విజయసాయిరెడ్డి రాజీనామా !

- ఆమోదించిన రాజ్యసభ చైర్మన్
- వెన్నుపోటు రాజకీయాలు తెలియవట
- జగన్‌తోనే మాట్లాడకే నిర్ణయమన్నట్లు వెల్లడి

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :** రాజ్యసభ చైర్మన్, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్‌కు విజయసాయిరెడ్డి తన రాజీనామా పత్రం సమర్పించారు. వ్యక్తిగత కారణాలతో రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు విజయసాయి-ంరెడ్డి శుక్రవారం సంచలన ప్రకటన చేశారు. చెప్పినట్లుగానే శనివారం నాడు రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేయగా, తన రాజీనామాను

మిగతా 2వ పేజీలో...

# విధ్వంసం నుంచి అభివృద్ధి వైపు

- పునర్నిర్మాణం దిశగా ఏపీ పరుగులు
- అన్ని రంగాల్లో మళ్లీ నిలబెట్టే ప్రయత్నం
- ఎంవోయూలతోనే పెట్టుబడులు రావు
- మనకున్న నెట్‌వర్క్ మేరకు కృషి చేయాల్సిందే
- హైదరాబాద్‌లు అలాగే అభివృద్ధి చేశా
- బిపిసిఎల్ రిఫైనరీ, జిందాల్ వంటి పరిశ్రమల రాక
- విధ్వంసం చేసిన వారే ఏదేదో మాట్లాడుతున్నారు
- విజయసాయి రాజీనామా ఆ పార్టీ అంతర్గత వ్యవహారం
- మీడియా సమావేశంలో సిఎం చంద్రబాబు వివరణ



**అమరావతి- నీలగిరివార్త :** ఎపి పునర్నిర్మాణం కోసం అహర్నిశలు కష్టపడుతున్నామని సిఎం చంద్రబాబు అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి అభివృద్ధి మళ్లీ మొదలయ్యిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. పోలవరం ప్రాజెక్టుకు కేంద్రం రూ. 12,148 కోట్లు ఇవ్వడంతో పనులు పునః ప్రారంభం అయ్యాయని చెప్పారు. డయాఫ్రమ్ వాల్ పనులు మొదలుపెట్టినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్‌కు కేంద్రం మళ్లీ రివైవల్ ప్యాకేజీ ఇచ్చిందని పేర్కొన్నారు. విశాఖ రైల్వే జోన్ పనులు త్వరలో ప్రారంభం కాబోతున్నాయని చంద్రబాబు చెప్పారు. దావోస్ పర్యటన అనంతరం సీఎం చంద్రబాబు మీడియాతో మాట్లాడారు. రాష్ట్రాన్ని విధ్వంసం చేసిన వ్యక్తులు సైతం నేడు మాట్లాడుతున్నారని ముఖ్యమంత్రి ఆగ్రహం

మిగతా 2వ పేజీలో...

# మోడీ ఫోటో పెట్టాల్సిందే

- ఇళ్లకు ఇందిరమ్మ పేరు పెడితే ఊరుకునేది లేదు
- రేషన్ కార్డులపైనా ప్రధాని ఫోటో ఉండాల్సిందే
- లేకుంటే ఉచిత రేషన్ పంపిణీని ఆపేస్తాం
- కేంద్రమంత్రి బండి సంజయ్ హెచ్చరిక



**కరీంనగర్ - నీలగిరివార్త :** ప్రధానమంత్రి ఆవాస్ యోజన పేరుతో కేంద్రం మంజూరు చేసిన ఇళ్లకు 'ఇందిరమ్మ' పేరు పెడతానంటే ఒక్క ఇల్లు కూడా మంజూరు చేసే ప్రసక్తే లేదని కేంద్ర మంత్రి బండి సంజయ్ తేల్చి చెప్పారు. ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులపై కేంద్ర మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇందిరమ్మ పేరు పెడితే కేంద్ర ప్రభుత్వం ఒక్క ఇల్లు కూడా ఇవ్వదని ఆయన స్పష్టం చేశారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పేరు పెడితేనే నిధులు ఇస్తామన్నారు. కాంగ్రెస్ ఫోటోలు పెడితే రేషన్ కార్డులు ఇవ్వబోమన్నారు. తామే ముద్రించి ప్రజలకు రేషన్ కార్డులు ఇస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు మాజీ సీఎం కేసీఆర్ మీద ఆయన విమర్శలు గుప్పించారు. కొత్త రేషన్ కార్డులపై సీఎం రేవంత్ రెడ్డితో పాటు ప్రధాని మోదీ ఫోటో ముద్రించాల్సిందేనని అన్నారు. రేషన్ కార్డులపై ప్రధాని ఫోటో పెట్టకపోతే ఉచిత బియ్యం ఎందుకివ్వాలని ప్రశ్నించారు. ప్రధాని ఫోటో పెట్టకపోతే

మిగతా 2వ పేజీలో...

NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక

మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు

ఆదివారం 26-1-2025





## మార్కాపురంలో అంగరంగ వైభవంగా జాతీయ ఓటర్ల దినోత్సవం



మార్కాపురం,జనవరి 25, నీలగిరి వార్త :

ప్రకాశం జిల్లా మార్కాపురం పట్టణం లో శనివారం జాతీయ ఓటర్ల దినోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి, సబ్ కలెక్టర్ వెంకట్ త్రివినాగ్, తహసీల్దార్ చిరంజీవి, కమిషనర్ నారాయణ రావు లు హాజరయ్యారు. మొదటిగా నిర్వహించిన బైక్ ర్యాలీలో స్వయంగా బైక్ నడిపిన శాసనసభ్యులు వారు పాల్గొని అందరిని ఉత్సాహపరిచారు అనంతరం నాయుడు బజార్లో జరిగిన 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం వేడుకల్లో పాల్గొన్నారు. ఈ వేడుకల్లో చిన్నారులు ప్రదర్శించిన కరాటే విన్యాసాలు అబ్బురపరిచాయి.

అనంతరం మహిళలు మ్యాజికల్ చైర్స్ ఆటలో పాల్గొని అందరిని ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా రంగవల్లుల, కరాటే, మ్యాజికల్ చైర్స్ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతుల ప్రధానం చేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు వారు మాట్లాడుతూ అధికారులు ఎంతో కష్టపడి ప్రజల్లో ఓటు హక్కు పై అవగాహన తీసుకురావడానికి నిర్వహించిన బైక్ ర్యాలీ గాని, రంగవల్లుల పోటీ కానీ, కరాటే విన్యాసాలు గాని, మ్యాజికల్ చైర్స్ ఆటగాని నిర్వహించారని వారిని అభినందించారు. ఓటు పౌరుల ప్రాథమిక హక్కు అని దానిని సక్రమంగా ఉపయోగించుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఇప్పుడిప్పుడే మార్కాపురం ప్రాంతం అభివృద్ధి చెందుతుందని త్వరలోనే మార్కాపురం ప్రత్యేక జిల్లా సాధిస్తామని, వెలుగొండ పూర్తిచేసి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చెందిన ప్రాంతంగా చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ వెంకట్ త్రివినాగ్, మార్కాపురం ఎమ్మార్వో, మార్కాపురం సిఐ , మార్కాపురం మున్సిపల్ కమిషనర్ , ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మానసికపాఠశాలలో మిఠాయిలు పంచిన బిజిపి జిల్లా అధ్యక్షుడు సెగ్గం శ్రీనివాసరావు



మార్కాపురం, జనవరి 25, నీలగిరివార్త :

ప్రకాశం జిల్లా మార్కాపురం పట్టణంలోజవహర్ నగర్ కాలనిలో గల స్ఫూర్తి వెల్ఫేర్ సొసైటీ మానసిక రుగ్మత ఆశ్రమం నందు నూతన బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు సెగ్గం శ్రీనివాసరావు విచ్చేసిన సందర్భంగా మానసిక పిల్లలకి, వృద్ధులకి దుప్పట్లు మరియు పండ్లు, స్వీట్స్ పంచడం జరిగింది. తదనంతరం జిల్లాఅధ్యక్షులు వారి బాగోగులు అడిగితెలుసుకున్నారు. వారికి కావలసినవి సమకురుస్తామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమాలలో సీనియర్ నాయకురాలు శాసనాల సరోజిని, బొంతల కృష్ణ, పట్టణ అధ్యక్షులు ఆంజనేయులు, బిజేపి నాయకులు,కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## కిట్స్ కళాశాలలో ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలు

పెద్దారవీడు, జనవరి 25, నీలగిరివార్త :



స్థానిక కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల లో శనివారం జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమం నిర్వహించినట్టు కళాశాల ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కళాశాల కార్యదర్శి అన్నా కృష్ణ చైతన్య మాట్లాడుతూ ఓటు హక్కు ప్రతి పౌరుడికి ఉన్న అత్యంత విలువైన హక్కు అని, ప్రతి ఒక్కరూ ఈ హక్కును సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఓటు ద్వారా ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయవచ్చని, యువతతో పాటు ప్రతి ఒక్కరూ తమ బాధ్యతను గుర్తించి ఎన్నికల్లో పాల్గొనాలని సూచించారు. ఓటు హక్కు గురించి ప్రజల్లో అవగాహన పెంచడమే ఈ కార్యక్రమానికి ముఖ్య ఉద్దేశ్యంగా పేర్కొన్నారు. విద్యార్థులు భవిష్యత్‌లో తమ ఓటు హక్కు వినియోగానికి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ వి కృష్ణారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.రంగనాయకులు, కళాశాల ఏవో బి ప్రభాకర్, కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం యూనిట్ ఆఫీసర్ పి.వీ అనిల్ కుమార్,వివిధ విభాగపు అధిపతులు పి రామ్మోహన్, డాక్టర్ జెవి అనిల్ కుమార్,కే రాముడు, కే కిషోర్ బాబు, ప్రసన్న మురళి , జే రమణారెడ్డి,ఏ. అమృతవల్లి , పి మనోహర్, ఫిజికల్ డైరెక్టర్స్ ఎన్ రంగస్వామి, ఎన్ వి ఎస్ ఎన్ అంజనీ కుమార్, ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## బట్టు విద్యాసంస్థల ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమం



పెద్ద దోర్నాల నీలగిరి వార్త జనవరి 25.

ప్రకాశం జిల్లా, పెద్ద దోర్నాల మండలం లోని భ్రమరాంబ మల్లికార్జున డిగ్రీ కళాశాలలో శనివారం జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమం జరిగింది. కళాశాల చైర్మన్ బట్టు. రమణారెడ్డి మాట్లాడుతూ ఓటు హక్కు ప్రతి పౌరుడికి ఉన్న అత్యంత విలువైన హక్కు అని అన్నారు. తమ బాధ్యతను గుర్తించి ఎన్నికల్లో ఓటు వేయాలని తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును కలిగి ఉండాలన్నారు . ఈ కార్యక్రమంలో అధ్యాపకులు బెంజిమెన్, కాశీరాం నాయక్, పవన్ కుమార్ రెడ్డి, విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## దేవరకొండ ఖిల్లాలో ఘనంగా జాతీయ పర్యటక దినోత్సవం

### చారిత్రాత్మక కట్టడాలు చరిత్రను గొలిపే పోస్టర్

### ఆవిష్కరించిన ఆర్డీవో మున్సిపల్ చైర్మన్ కమిషనర్

### దేవరకొండ ఖిల్లా అభివృద్ధి కమిటీ సభ్యులు

### తరతరాలకు తరగని చరిత్ర



దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ ఖిల్లా దుర్గం టూరిజం స్పాట్గా గుర్తించితే మరింత అభివృద్ధి సాధించవచ్చని అన్ని హంగులు కలిగిన దేవరకొండ ఖిల్లా శిల్పా కట్టడాలను కాపాడడం ద్వారా పూర్వీకులకు గొప్ప సంపదను అందించిన వాళ్లమవుతామని దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ కమిషనర్ వై సుదర్శన్ అన్నారు. శనివారం జాతీయ పర్యటక దినోత్సవం పురస్కరించుకొని దేవరకొండ పట్టణంలోని ఖిలాదుర్గంలో మునిసిపల్ అధికారులు పర్యటక ప్రేమికులు విద్యార్థులు దేవరకొండ ఖిల్లా దుర్గం అభివృద్ధి కమిటీ సభ్యులు మహిళలతో కలిసి కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి మునిసిపల్ కమిషనర్ వై సుదర్శన్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా స్థానిక ఆర్డిఓ రమణారెడ్డి మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ సముద్రాల ధనంజయ వనం చంద్రమౌళి మాట్లాడుతూ చరిత్రను తెలుసుకోవాలంటే రచించబడాలని అది పుస్తక రూపంలో దేవరకొండ ఖిల్లా చరిత్ర తప్పక ముద్రించాల్సినటువంటి అవసరం ఎంతైనా ఉందని వారు తెలిపారు వెలమరాజుల పర్యవేక్షణలో నిర్మించినటువంటి 800 సంవత్సరాల పురాతన నిర్మాణమైన కోట అని తెలిపారు. రాజులు రాచరిక పాలన విధానం వారసత్వ కట్టడాలు పరిరక్షించబడాలని ఆనాటి రాజుల జీవన విధానం వ్యవసాయ విధానం పంటలు తెలియజెప్పడానికి టూరిజం స్పాట్గా గుర్తిస్తేనే సాధ్యమవుతుందని వారు తెలిపారు తెలంగాణ రాష్ట్రం నుండి దేవరకొండ ఖిల్లా దుర్గం నుండి సేకరించినటువంటి పూర్ణకుంభం ఏపీ రాష్ట్రంలో ప్రధాన అధికార చిహ్నంగా కొనసాగుతూ ఉండడం గొప్ప విషయమని పార్కు అత్యంత సుందరంగా ఆహ్లాద భరితంగా నిర్మింపబడిందని పర్యటకులను ఆకర్షించేటువంటి ఇలా దుర్గం భవిష్యత్తు తరాలకు తరగని సంపదగా కొనసాగాలని వారు తెలిపారు. మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ దేవరకొండ ఖిల్లా దుర్గాన్ని అద్భుతంగా తీర్చిదిద్దవచ్చని ఎమ్మెల్యే బాలు నాయక్ ముఖ్యమంత్రితో చర్చించి నిధులు మంజూరు చేస్తే అద్భుత స్పాట్గా అవుతుందని తెలిపారు దేవరకొండ ఖిల్లా దుర్గం పరిరక్షణ కమిటీ సభ్యులు వనం చంద్రమౌళి సముద్రాల ధనంజయులు మాట్లాడుతూ ఇప్పటికే ఖిల్లా దుర్గం ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిందని ప్రజా ప్రతినిధులు ప్రభుత్వం చొరవ చూపించి మరింత ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. అనంతరం దేవరకొండ ఖిల్లా దుర్గం చరిత్ర చారిత్రాత్మకమైన కట్టడాలు 100 సంవత్సరాల నాగరికత వ్యవసాయంపై యూనస్ ఫర్హాన్ చిత్రించిన ఫోటో దృశ్యమాలిక పోస్టర్ను ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో సేవ్ దేవరకొండ పోర్టు నిర్వాహకుడు యూనుస్ ఫర్హాన్ కౌన్సిలర్లు పొన్నబోయిన భూదేవి సైదులు గాజుల మురళి చెన్నయ్య లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ వస్తువుల సత్యనారాయణ ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్ రాము చౌహన్ మున్సిపల్ కమిషనర్ వై సుదర్శన్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శక్రు నాయక్ చేరుపెల్లి జయలక్ష్మి శానిటరీ ఇన్స్పెక్టర్ విరిగి శంకర్ పులిజాల కేశవులు త్రివేణి వైయస్ కరుణాకర్ ముశిని అంజన్ వసుకుల సుధాకర్ విద్యార్థినీ విద్యార్థులు వార్డ్ ఆఫీసర్స్ ఆర్పీలు మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేరాన్ని ద్వేషించు కానీ నేరస్థున్ని కాదు

### న్యాయమూర్తులు సురేష్, మారుతి ప్రసాద్



నీలగిరి వార్త హుజూర్ నగర్ రూరల్

నేరాన్ని ద్వేషించాలి తప్ప నేరస్తుడిని కాదని హుజూర్ నగర్ ఇన్చార్జి సీనియర్ సివిల్ జడ్జి సురేష్ అన్నారు. శనివారం స్థానిక సబ్ జైలు నందు జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన ఖైదీలను ఉద్దేశించి మాట్లాడారు. జైలులో ఉన్న ఖైదీలకు విద్య, వైద్య, భోజన, వసతి సదుపాయాలు ఉంటాయని అవి సక్రమంగా ఖైదీలకు చేరకపోతే వెంటనే స్థానిక న్యాయమూర్తి దృష్టికి తీసుకువెళ్లాలని ఆయన ఖైదీలకు సూచించారు. కేసు విచారణ సమయంలో జైలులో ఉన్న ఖైదీలను పోలీస్ ఎస్కార్టుతో కోర్టులో హాజరు పరచవలసి ఉంటుందని దాన్ని విస్మరించవద్దని ఆయన జైలు అధికారులు కోరారు. జైలులో 90 రోజులకు మించి నిర్బంధంలో ఉన్నట్లయితే ఆ కేసులో దర్యాప్తు సంస్థలు తమ దర్యాప్తును పూర్తి చేసి చార్జిషీట్ న్యాయస్థానంలో దాఖలు చేయనట్లయితే అట్టి ఖైదీలు నేరంతో సంబంధం లేకుండా బెయిలు పొందటానికి అర్హులన్నారు. జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్ మాట్లాడుతూ స్వతహాగా న్యాయవాదిని నియమించుకునే స్తోమత లేని ఖైదీలకు న్యాయ సేవా అధికార సంస్థ తరఫున ఉచితంగా న్యాయవాదిని నియమిస్తామన్నారు. తప్పులు చేసి జైలుకు రావడం విచారకరమని ఈ పరిణామాలతో కుటుంబం చిన్నాభిన్నం అయ్యే ప్రమాదం ఉందని అన్నారు. ఏదైనా పని చేసే ముందు విచక్షణతో ఆలోచించాలని ఆవేశాన్ని తగ్గించుకోవాలని ఆయన ఖైదీలను సూచించారు. సీనియర్ న్యాయవాది కాల్వ శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో హుజూర్ నగర్, కోదాడ బార్ అసోసియేషన్ ల సభ్యులు ప్రదీప్తి, దీపిక, హేమలత, దుర్గా, శిల్ప, క్రాంతి, చనగాని యాదగిరి, నాగేష్ రాథోడ్, ఒట్టికూటి అంజయ్య, సైదా హుస్సేన్, రమణారెడ్డి, వెంకటరెడ్డి, రామ లక్ష్మారెడ్డి, మద్దుల నాగేశ్వరరావు, రమేష్, నాగపాష, మందా వెంకటేశ్వర్లు, వెంకటాచలం, దొడ్డ శ్రీధర్, నాగరాజు, నాగూర్ భాష, జైల్ సూపరింటెండెంట్ మంగ్తా నాయక్, జైలు వార్డర్ మంత్రి ప్రగడ సీతారామచంద్రరావు, న్యాయశాఖ, న్యాయ సేవ అధికార సంస్థ సిబ్బంది, పారా లీగల్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఖైదీలకు న్యాయమూర్తులు పండ్లు పంపిణీ చేశారు.

## ప్రభుత్వ పథకాలపై అవగాహన (సి డబ్ల్యూ ఎస్ ) కార్యక్రమం

పెద్ద దోర్నాల నీలగిరి వార్త. జనవరి 25.



ప్రకాశం జిల్లా, పెద్దదోర్నాల మండలం, సెంటర్ ఫర్ వరల్డ్ సాలిడారిటీ ( సి డబ్ల్యూ ఎస్ ) స%శీ%స్థ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన పెద్ద దోర్నాలోని శివసదనమునందు మండల స్థాయి కన్వర్జేషన్ సమావేశం శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల వ్యవసాయ అధికారి డి.జవహర్ లాల్ నాయక్ మాట్లాడుతూ వ్యవసాయంలో ఏక పంట వద్దు, పలు పంటల విధానానికి ముగ్గు చూపాలని అన్నారు. ఆహార పంటలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ పెట్టుబడి లేని ప్రకృతి వ్యవసాయంలో ముందుకు సాగాలని, అదేవిధంగా అన్నదాత సుఖీభవ, పీఎం. కిసాన్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. మరియు మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకంలో ఉన్నటువంటి పండ్ల తోటల పెంపకం, పశువుల షెడ్లు, జర్మన్ రేగమొబైల్ యాప్ గురించి వేతన దారుల హక్కుల గురించి, వ్యవసాయ అనుబంధ పనుల గురించి, వ్యక్తిగత లబ్ధినిచ్చే పనుల గురించి వివరించారు. ప్రతి ఒక్క గిరిజన రైతు కూడా పొలాలను వీడు భూములుగా ఉంచకుండా ఆహార పంటలు వేసుకుని సాగు లోకి తీసుకురావాలని అన్నారు, అన్ని రంగాలలో చెంచు గిరిజనులు అభివృద్ధి చెందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సి డబ్ల్యూ ఎస్ సమస్త కమ్యూనిటీ మొబై లైజర్ కే.బాలరాజు, నాగ పుష్పలత, ఆర్. ఓ. ఫ్. ఆర్. కోఆర్డినేటర్ బి. మంతన్న. ఐ.టి.డి.ఏ టి.ఏ. ఎస్. కె. లాల అహ్మద్ ,తెలుగు వి.ఓ.ఏ. వెంగయ్య, వై. చెర్లోపల్లి పంచాయతీ, నల్ల గుంట పంచాయతీ లోని చెంచు గిరిజనులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచిత సైకిళ్లు పంపిణీ



పెద్దారవీడు, జనవరి 25, నీలగిరి వార్త:

మండలం లోని సానికవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు శనివారం ఆర్డిటి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో 141 ఉచిత సైకిళ్లను పంపిణి చేయటం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆర్డిటి ఎంపవర్ మెంట్ డైరెక్టర్ ఉషా విద్యార్థుల నుద్దేశించి మాట్లాడుతూ గ్రామీణ దూర ప్రాంతాల నుంచి స్కూల్‌కు ప్రతి రోజు నడిచి రావటం వలన అలసి పోయి చదువు మీద ఆసక్తి తగ్గుతుందని అన్నారు. ఆలా కాకుండా సైకిల్ విద్యార్థులకు ఇవ్వటం వలన సమయం ఆదా అవుతుందని చదువుమీద శ్రద్ధ పెట్టగలరని తెలిపారు. మీరు బాగా చదువుకుని మీ తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, ఊరికి మంచిపేరు తేవాలని, కుటుంబానికి, సమాజానికి ఏంతో కొంత ఉపయోగ పడాలని కోరారు. ఈ కార్యక్రమం లో సంస్థ సభ్యులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నాసిరకంగా సిసి రోడ్లు వేసిన కాంట్రాక్టర్ రఘు పై చర్యలు తీసుకోవాలి

### కమిషన్ కోసం కాంట్రాక్టర్ కు సహకరించిన

### ఎఈ మల్లయ్య ను సస్పెండ్ చేయాలని డిమాండ్

మంత్రాలయం నీలగిరి వార్త (25 జనవరి)

చిలకలడోణ గ్రామంలో సిసి రోడ్లు కాంట్రాక్టర్ రఘు ఏఈ మల్లయ్య పై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గుండు పోగుల నేపాల్ మాట్లాడుతూ కమిషన్లకు కోసం ఆశపడి నాణ్యతలేని క్వాలిటీ లెనటువంటి రోడ్లు వేసిన రఘు పై అందుకు సహకరించిన మాలాద్రి పై కఠినమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. మరియు అంతేకాకుండా ఊర్లో గ్రామస్తులు అడిగితే మేము రోడ్డు ఎంత వేస్తే అంత ఏమని అడిగితే మీరు ఎవరకి చెప్పుకుంటావో చెప్పుకో అంటూ కేకలు వేయడం జరిగినది. కావున రోడ్ ఫిట్నెస్ అధికారులకు ఫిర్యాదు చేసిన కూడా పట్టించుకోనే నాదుడు లేరు ఆటువంటి వారిపై కఠినమైన చర్యల తీసుకోవాలని లేని ఎడల ప్రజా సంఘాల ఆధ్వర్యంలో



పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని వారు హెచ్చరించారు.

## కొత్తకొండ పరిసర ప్రాంతాల నుండి అక్రమంగా మొరం మట్టి రవాణా చేస్తున్న దళారులు



**భీమదేవరపల్లి నీలగిరి వార్త న్యూస్ :**
హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ పరిసరా ప్రాంతం అనగా ముస్తాపూర్ గొల్లపల్లె శివారులో శనివారం రోజున గుట్ట చుట్టూ ఉన్న మట్టిని అక్రమంగా బయటి ప్రాంతాలకు రవాణా చేయించడమే కాక ఒక మైనర్ బాలుడితో జెసిబి రాత్రి పగలు మట్టిని గుట్ట చుట్టూ తవ్విస్తూ అక్రమంగా ట్రాక్టర్ల ద్వారా ఇతర ప్రాంతాలకు ప్రతిరోజు రవాణా చేస్తున్న( గొల్లపల్లి, ముస్తాపూర్) గ్రామానికి చెందిన నేతల రాజ్ కుమార్ అక్రమంగా మట్టిని తరలిస్తున్నారని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు ఇలాగ దళారులు కొండలను పిండేస్తే పర్యావరణంలోని జీవరాసులకు చాలా ఆటంకాలు జరిగే ప్రమాద పరిస్థితులు ఎదుర్కొంటారని ఇలాంటి సంఘటన జరగకుండా ఫారెస్ట్ అధికారులు రెవిన్యూ శాఖ తక్షణమేచర్యలు తీసుకొని పర్యావరణ పరిరక్షణను కాపాడాలనిగ్రామ ప్రజలు కోరుచున్నారు.

## అభివృద్ధిని చూసి ఓర్వలేక దుష్ప్రచారం



**అబ్దుల్లాపూర్ మెట్ నీలగిరి వార్త (జనవరి 25):**
రంగారెడ్డి జిల్లా పెద్ద అంబర్ పేట పురపాలక సంఘం పరిధి, నాల్గవ వార్డు లోని సాయి నగర్ కాలనీ ముఖద్వారం నిర్మాణ పనులను స్థానిక కౌన్సిలర్ విద్యా విజేందర్ రెడ్డి చేపడుతున్న నేపథ్యంలో కావాలని కొందరు చేస్తున్న దుష్ప్రచారాలను అరికట్టేందుకు కాలనీ వాసులు స్థానిక కౌన్సిలర్‌తో కలిసి వెళ్ళి మున్సిపల్ కమిషనర్ రవీందర్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ.. రోడ్డు వెడల్పు 30 ఫీట్లు ఉంటుందని, ముఖద్వారం నిర్మించిన తర్వాత 24 ఫీట్లు రోడ్డు ఉంటుందని, వాహన దారుల రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది ఉండదని తెలిపారు. గత ముప్పై ఏళ్ల నుండి కాలనీ కు ముఖద్వారం కావాలని కాలనీ వాసులు కోరుకుంటున్నారని తెలిపారు, చేపట్టిన ముఖద్వారం నిర్మా పనులను కాలనీ వాసులు స్వాగతిస్తున్నారని తెలిపారు. వార్డు లో చేస్తున్న అభివృద్ధి పనులను చూసి ఓర్వలేక గిట్టనివాళ్లు చేస్తున్న పని అన్నారు.


## గోడకు రంధ్రం వేసి సూపర్ మార్కెట్లో చోరీ



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:**
కామారెడ్డి జిల్లా కేంద్రంలో గోడకు రంధ్రం చేసుకుని సూపర్ మార్కెట్ లోకి చొరబడి అందులోని నగదుతో పాటు కిరాణా సామాగ్రిని అపహరించుకు వెళ్ళిన సంఘటన శుక్రవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి కామారెడ్డి పట్టణంలోని కొత్త బస్టాండ్ సమీపంలో అశోక్ నగర్ వెళ్లే దారిలో గల విజయ సూపర్ మార్కెట్ ను శుక్రవారం రాత్రి 11 గంటలకు మూసివేసి వెళ్లిపోయారు. ఉదయం వచ్చి చూడగా షాపులో గోడకు రంధ్రం ఉండటాన్ని గమనించి పోలీసులకు సమాచారమిచ్చారు. పోలీసులు వచ్చి సీసీ ఫుటేజీ పరిశీలించగా ఓ వ్యక్తి ముఖానికి కర్చీఫ్ కట్టుకుని, చేతులకు గ్లౌజులు వేసుకుని రంధ్రం ద్వారా లోపలికి చొరబడ్డాడు. కౌంటర్ వద్దకు వచ్చి కౌంటర్ లో ఉన్న నగదు, గళ్ళ పెట్టె, ఇన్వర్టర్, డబ్బాలు, ఇతర సామగ్రి ఎత్తుకెళ్లాడు. కౌంటర్ లో 30 వేల నగదు, గళ్ళ పెట్టెలో 3 వేల రూపాయలు వరకు ఉంటుందని సూపర్ మార్కెట్ యజమాని తెలిపాడు. సూపర్ మార్కెట్ వెనకాల ఉన్న చర్చి కాంపౌండ్ గోడ పై నుంచి దూకి గోడకు రంధ్రం చేసి లోపలికి చొరబడి ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు. పట్టణ సీఐ చంద్రశేఖర్ రెడ్డి సూపర్ మార్కెట్, చోరీ జరిగిన తీరును పరిశీలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాలుపంచుకున్న ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-**



కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి పట్టణంలో ఈరోజు స్థానిక శాసనసభ్యులు మదన్ మోహన్ ఎనిమిదో వార్డులో డ్రైనేజీ మరియు సిసి రోడ్డు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో 4,5,6,7,8,%౩% 12వ వార్డ్ లలో 5.15 కొట్ల నిధులతో సీసీ రోడ్లు, %దీ% రోడ్లు మరియు సీసీ డ్రైన్ పనులు శంకుస్థాపన చేసిన స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ . అనంతరం ఎల్లారెడ్డి బస్ స్టాండ్ నిర్మాణ పనులు పరిశీలించారు. యుద్ధ ప్రాతిపదికన నిర్మాణ పనులు జరుగుతున్నాయి బస్ స్టాండ్ నిర్మాణం దాదాపు పూర్తి అయింది అని తెలిపారు,

ఈ సందర్భంగా శాసనసభ్యులు మదన్ మోహన్ మాట్లాడుతూ ఎల్లారెడ్డి నియోజకవర్గ చరిత్రలో ఎప్పుడు జరగని అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరుగుతుందని తెలిపారు.ఎల్లారెడ్డి ని స్మార్ట్ సిటీగా చేయడమే తన లక్ష్యమని అన్నారు. బస్టాండు, మినీ ట్యాంక్ బండ్ మరియు హైవే నిర్మాణ పనులు శర వేగంగా జరుగుతున్నాయని త్వరలోనే బస్టాండ్ కూడా ప్రారంభిస్తామని తెలిపారు. ఏ పనికి కూడా నిధులు ఆగకుండా ఎల్లవేళలా కాంట్రాక్టర్లతో మాట్లాడుతూ పనుల పురోగతిని తెలుసుకుంటున్నమన్నారు. మంచి నాణ్యతతో నిర్మించాలని గుత్తెదారులను ఆదేశించామని తెలిపారు. అధికారులకు యుద్ధ ప్రాతిపదికన నిర్మాణ పనులు పూర్తి చేయాలని నిర్మాణంలో ఎటువంటి నాణ్యత లోపం జరగకుండా చూసుకోవాలని అధికారులకు ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, మార్కెట్ కమిటీ చైర్మన్, వార్డ్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మహిళా నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ ఓటర్ దినోత్సవ వేడుకలు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



వేములవాడలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం రోజున జనవరి 25 జాతీయ ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్ అంజయ్య ఆధ్వర్యంలో కళాశాలలో అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థుల చేత జాతీయ ఓటర్ దినోత్సవ ప్రతిజ్ఞ ని నిర్వహించి మరియు వేములవాడ పట్టణంలోని ప్రజలకు ఓటరు యొక్క ప్రాముఖ్యత తెలియజేయడానికి ర్యాలీని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వేములవాడ పట్టణ ఎంపీడీవో అయిన మల్ హెూత్ర మరియు కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ శేఖర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటరు యొక్క పాత్ర మరియు ప్రాధాన్యత గురించి వివరిస్తూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు అలాగే ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలలో అద్భుతమైన ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు ఎంపీడీవో చేతుల మీదుగా ప్రతిభ పత్రాలను ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు జయ భారత రెడ్డి మహేందర్ దేవయ్య, యు రవీందర్ ఎన్ గోపి ఎస్ సంతోష్ మహేందర్ రెడ్డి అశోక్ శ్రీనివాస రావు మంగమ్మ అరుణ స్వప్న జ్యోతి దీపిక మరియు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులకు భూమి పూజ

### ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి గౌరవ కౌన్సిలర్లు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



వేములవాడ పట్టణంలోని విలీన గ్రామమైన శాత్రాజుపల్లి 1,2 వ వార్డ్ ల లో పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేసి 36 లక్షల రూపాయల నిధులతో నిర్మించిన వైకుంఠ ధామాన్ని ప్రారంభించారు మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ శాత్రాజు పల్లిలోని వార్డులకు పలు సందర్భాలలో వచ్చినప్పుడు ఇక్కడ ఉన్నటువంటి అంబేద్కర్ విగ్రహం సుభాష్ విగ్రహం తెలంగాణ తల్లి విగ్రహాలకు పూలమాలలు సమర్పించే సమయంలో ఇబ్బందికర పరిస్థితి ఉందని గౌరవ స్థానిక కౌన్సిలర్లు ఇక్కడ ఉన్నటువంటి ప్రజలు మా దృష్టికి తీసుకరావడంతో మున్సిపల్ నిధులనుండి దాదాపు 15 లక్షల రూపాయలు నిధులు కేటాయించి జంక్షన్ డెవలప్మెంట్ పనులకు ఈరోజు భూమి పూజ చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని అలాగే 36 లక్షల రూపాయల నిధులతో నిర్మించిన వైకుంఠధామని కూడా ప్రారంభించు కోవడం జరిగిందని మా పాలకవర్గం ఏర్పడిన తర్వాత టీయుఎఫ్ఐడిసి 14వ ఆర్థిక సంఘం నిధులు,మరియు వివిధ గ్రాంట్ల రూపంలో వచ్చిన దాదాపు 2 కోట్ల వరకు రూపాయల నిధులతో శాత్రాజుపల్లి లోని 2 వార్డులను అభివృద్ధి చేసుకోవడం జరిగిందని వారన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ అన్వేష్ వైస్ చైర్మన్ బింగి మహేష్ సింగిల్ విండో చైర్మన్ ఏనుగు తిరుపతి రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్,వైస్ చైర్మన్ స్థానిక కౌన్సిలర్లు రెండు మిద్దెల జయ సలీమ్ సంగే హన్మవ్వ ఏఈ నరసింహ స్వామి నాయకులు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో రౌడీ షీటర్స్ హిస్టరీ షీటర్స్ సస్పెక్ట్స్ లపై నిరంతరం నిఘా

### పాత నేరస్తులు సత్ప్రవర్తనతో జీవితాలను సరిదిద్దుకోవాలి ఎస్పీ అఖిల్ మహాజన్.

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్లో వేములవాడ సబ్ డివిజన్ పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలోని వివిధ రకాల నేరాల్లో నిందితులుగా ఉండి రౌడీ షీట్లు హిస్టరీ షీట్లు సస్పెక్ట్స్ గా ఉన్న వారికి కౌన్సిలింగ్ కార్యక్రమం నిర్వహించి సత్ప్రవర్తనతో జీవితాలను సరిదిద్దుకోవాలే తప్ప తరచు ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ హెచ్చరించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ వివిధ పోలీస్ స్టేషన్లలో నేరాల్లో నిందితులుగా ఉండి షీట్లు తెరువబడిన నేరచరితులు విధిగా పోలీసు వారు తెలిపిన సమయాల్లో పోలీస్ స్టేషన్ హాజరు కావాలని లేని పక్షంలో వారిని బైండోవర్ చేయడం జరుగుతుందని అన్నారు. రౌడీ హిస్టరీ షీట్స్ ఉన్నవారిపై నిరంతరం పర్యవేక్షణ ఉంటుందని ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు నేరాలకు దూరంగా ఉండటంతో పాటు సత్ప్రవర్తనతో మెదులుతున్న వారిని గుర్తించి వారిపై ఉన్న షీట్స్ ను తొలగించడం జరుగుతుందని వివరించారు రౌడీ హిస్టరీ అనుమానాస్పద అల్లర్లు లో ప్రమేయం ఉన్నవారిని ప్రతి నెల పోలీస్ స్టేషన్ కు పిలిపించి వివరాలు సేకరిస్తున్నామని తెలిపారు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై ఉక్కుపాదం మోపడం జరుగుతుందని శాంతియుత వాతావరణానికి భంగం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో సిఐ లు శ్రీనివాస్ వెంకటేశ్వర్లు ఎస్ఐ లు రమేష్ మారుతి పృథ్వీందర్ గౌడ్ అంజయ్య అశోక్ ప్రశాంత్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## కమ్యూనిటీ హాల్ భవనాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మున్సిపల్ చైర్ పర్సన్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



వేములవాడ మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ స్వాతంత్రం కోసం పోరాడిన సుభాష్ చంద్రబోస్ విగ్రహాన్ని మరియు దేశంలోనే రాజ్యాంగం ద్వారా రిజర్వేషన్ హక్కులను కల్పించిన గౌరవ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సంఘ భవనాన్ని ప్రారంభించు కోవడం జరిగిందని మా పాలకవర్గం ఏర్పడిన తర్వాత మా వార్డ్ అయినా 9వ వార్డు లో సబ్ ప్లాన్ మరియు మున్సిపల్ నిధులు 22 లక్షల రూపాయలు ఎంపీ నిధులు 3 లక్షలు ఎమ్మెల్యే 4 లక్షలు నిధులు నుండి కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణాన్ని నిర్మించుకోవడం జరిగిందని 9వ వార్డు ప్రజలు మమ్మల్ని గెలిపించినప్పుడు కులమతాలకు అతీతంగా వార్డ్ ప్రజలకు మౌలిక వసతులు కల్పించడం ధ్యేయంగా పనిచేసి ఈ కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణాన్ని చేపట్టడం జరిగిందని ఈ వార్డులోనే ఉండి ఇక్కడికి మున్సిపల్ చైర్ పర్సన్ గా రావడం నాకు చాలా సంతోషంగా ఉందని అలాగే తిప్పాపూర్ లోని అంబేద్కర్ జంక్షన్ ను ప్రారంభించడం జరిగిందని మొన్నటికి మొన్న 10 వవార్డ్ లో మరియు 19వ వార్డ్ లో కూడా అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ ను కూడా ప్రారంభించుకోవడం జరిగిందని మా హయంలో ఈ సంఘ భవనాన్ని ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉందని మాకు సహకరించిన అంబేద్కర్ సంఘ నాయకుల కు 9వ వార్డు ప్రజలకు వారు ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ అన్వేష్ ఏఈ నరసింహస్వామి మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్ మార్కెట్ కమిటీ చైర్మన్ మరియు వైస్ చైర్మన్ స్థానిక కౌన్సిలర్ ఇప్పపూల అజయ్ గౌరవ కౌన్సిలర్లు ఆదర్శ అంబేద్కర్ మాల సంఘం అధ్యక్షులు గుండం బాలయ్య వారి కార్యవర్గ సభ్యులు నాయకులు రాపల్లి శ్రీధర్ సాగరం వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

## టూ వీలర్ నడుపుతున్నప్పుడు హెల్మెట్ ధరించడం తప్పనిసరి

### - జిల్లా రవాణా అధికారి, కామారెడ్డి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:**



కామారెడ్డి జిల్లాలో రవాణా శాఖ ప్రమాదాల సంఖ్య ను తగ్గించే లక్ష్యంతో మరియు వాటి కారణంగా సంభవించే ప్రాణ నష్టాన్ని నివారించటానికి జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలలో భాగంగా కామారెడ్డి నందు హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనచోదకులకి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి అవగాహనా కార్యక్రమంలో జిల్లా రవాణా అధికారి కె. శ్రీనివాస్ రెడ్డి ప్రసంగిస్తు ప్రజలు అనేక (ఎక్కువగా అవివేకమైనవి) కారణాలు పేర్కొంటూ హెల్మెట్‌లను ధరించడం పట్ల విముఖత చూపుతున్నారు,హెల్మెట్‌లు అసౌకర్యాన్ని కలిగిస్తాయి, బైక్‌లు రైడ్ చేయనప్పుడు హెల్మెట్లను వెంట తీసుకెళ్లడం కష్టంగా ఉంటుంది, హెల్మెట్ ధరించడం వల్ల జుట్టు చెదిరిపోతుంది.కానీ మీ విలువైన జీవితంతో పోలిస్తే ఈ కారణాలు చాల చిన్నవి అని. ఇలాంటి కారణాలు చూపుతూ మిమ్మల్ని మీరు మోసం చేసుకోకండి అని హెల్మెట్ పెట్టుకొని వాహనచోదకులని ఉద్దేశించి మాట్లాడారు.

ఈ అవగాహన కార్యక్రమంలో మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ ఆర్. నాగలక్ష్మి, సహాయక మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ జె. కవిత మరియు ఇతర రవాణా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## 76వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన ప్రముఖ సేవా తత్పరులు రాజు మడిపడిగే

**నీలగిరి వార్త:-**



నగరంలో ప్రముఖ సేవా తత్పరులు విబిజి ఫౌండేషన్ సహవ్యవస్థాపకులు రాజు మడిపడిగే 76వ గణతంత్ర దినోత్సవ పురస్కరించుకొని రాష్ట్ర ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా రాజు మడి పడిగే మాట్లాడుతూ దేశంలో ఇంకా ఆకలి చావులు పేదరికం తగ్గాల్సి ఉందని. దానికోసం విబిజీ ఫౌండేషన్ ద్వారా నిరంతరం కృషి చేస్తానని దేశ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## 76వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన ఉప్పల శ్రీనివాస్ గుప్తా



**నీలగిరి వార్త:-**
సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఉప్పల శ్రీనివాస్ గుప్త ఈరోజు నగరంలో 76వ గణతంత్ర దినోత్సవ పురస్కరించుకొని దేశ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:**

కామారెడ్డి పట్టణ మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ వార్డ్ కౌన్సిలర్లు, కోఆప్షన్ మెంబర్ ల పదవీ విరమణ మహోత్సవానికి ముఖ్యఅతిథిగా వచ్చి వారిని సన్మానించి వారి సేవలకు జ్ఞాపికలను అందజేసిన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్.

## కామారెడ్డి నియోజకవర్గ పేద ప్రజలకు అండగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:**
కామారెడ్డి నియోజకవర్గం భిక్నూర్‌కి చేందిన రామకృష్ణ భార్య లక్ష్మి అనారోగ్యంతో బాధపడుతూ అపరేషన్ చేయవలసిందని చెప్పగానే వాళ్ల కుటుంబం ఆర్థిక ఇబ్బందులు ఉన్నందున కాంగ్రెస్ నాయకులను సంప్రదించగా వెంటనే మన నాయకుడు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ కి విషయం చెప్పడంతో షబ్బీర్ అలీ వెంటనే స్పందించి నిమ్స్ హాస్పిటల్ డాక్టర్ తో మాట్లాడి రామకృష్ణ భార్య లక్ష్మి కి ప్రభుత్వం తరపు నుండి చికిత్స నిమిత్తం 1,50,000/- రూపాయల ఎల్.ఓ.సి ఇవ్వడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ కి రామకృష్ణ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## 300 మెట్రిక్ టన్నుల ఎరువుల గోదాంను ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

వేములవాడ రూరల్ మండలం వట్టేముల గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వేములవాడ వారి అద్వర్యలో 24 లక్షల నాబార్డ్ నిధులతో నిర్మించిన 300 మెట్రిక్ టన్నుల ఎరువుల గోదాం ను శనివారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు ఈ కార్యక్రమంలో వేములవాడ ప్రాథమిక వ్యవసాయ సింగల్ విండో చైర్మన్ ఏనుగు తిరుపతిరెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు కాంగ్రెస్ కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఏకరం స్థలంలో పార్కును అందుబాటులోకి తీసుకురండి



**శేరిలింగంపల్లి నీలగిరి వార్త :**
చందానగర్ సర్కిల్ పరిధిలోని అపర్ణా రోడ్‌లో ఎకరానికి పైగా స్థలంలో జీహెచ్ఎంసీ పార్కు నిరుపయోగంగా ఉందని దానిని సుందరీకరించి అందుబాటులోకి తీసుకురావాలని అపర్ణ కమ్యూనిటీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో చందానగర్ ఉప కమీషనర్ మోహన్‌రెడ్డిని కోరారు. ఈ మేరకు సర్కిల్ కార్యాలయంలో డీసీని ఫెడరేషన్ అధ్యక్షురాలు కొట్టెపు రాణిరెడ్డి ఆధ్వర్యంలో ప్రతినిధులు కలిసి పార్కును బాగు చేయాలని వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రాణిరెడ్డి మాట్లాడుతూ ఏకరం స్థలంలో జీహెచ్ఎంసీకి సంబంధించిన పార్కు నిర్వహణ లేక పిచ్చిమొక్కలు మొలిచి పాములు ఇతర విష సర్పాలు సంచరిస్తున్నాయన్నారు. అపర్ణ కమ్యూనిటీ పరిసరాల్లో సుమారు 2 వేల మందికి ఉపయోగపడేలా జీహెచ్ఎంసీ పార్కును సుందరీకరించి అందుబాటులోకి తీసుకురావాలని డీసీని కోరారు. తమ విన్నపం పట్ల డీసీ సానుకూలంగా స్పందించి పార్కులో పిచ్చిమొక్కలను తొలగించి శుభ్రం చేయించాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారని తెలిపారు. థీమ్ పార్కు తరహాలో అభివృద్ధికి ఉన్నతాధికారులకు నివేదిస్తామని ఈసందర్భంగా డీసీ మోహన్‌రెడ్డి పేర్కొన్నారని రాణిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

# కాల్వ సుజాతకి జన్మదిన శుభా కాంక్షలు తెలిపిన మియాపూర్ కాంగ్రెస్ నాయకులు




**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**
కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత జన్మదినోత్సవ సందర్భంగా మియాపూర్ డివిజన్‌కి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆమెను అరణ్య భవన్ లోని ఆమె ఛాంబర్ లో కలసి కేక్ కట్ చేయించి శాలువాతో సత్కరించి, పూల మొక్కను అందించి ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కి ఆమె మరిన్ని విశిష్టమైన సేవలు అందించాలని అలాగే ప్రజా సమస్యలపై ఆమె అనర్గళంగా మాట్లాడి వాటినీ పరిష్కరించి, మహిళా నాయకురాలి గా ఆమె తెలంగాణ కీ తలమానికంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ దోర్నాల రవికుమార్ గౌడ్, మియాపూర్ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ రాయికోటి శ్రీకాంత్, నరేష్ యాదవ్ లు పాల్గొన్నారు.

# 6 నుండి 10వ తరగతుల్లో దరఖాస్తులకు ప్రవేశం




**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**
విద్యార్థులు మోడల్ స్కూళ్లలో ప్రవేశం పొందేందుకు గొప్ప అవకాశం కల్పిస్తున్నారు సర్కార్. నవాబుపేట్ మండలంలోని ఉన్న మోడల్ స్కూల్లో 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు పలు సీట్లు ఖాళీగా ఉన్నాయి. అయితే, ఈ తరగతుల్లో ఖాళీలను భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ విడుదల చేసింది పాఠశాల యాజమాన్యం. ఇక్కడ విద్యార్థులు ప్రవేశాలు పొందాలంటే ప్రవేశ పరీక్షతోనే సాధ్యం అవుతుంది.6 నుంచి 10వ తరగతులకు అర్హత, ఆసక్తి ఉన్న విద్యార్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు మోడల్ స్కూల్ యాజమాన్యం. దరఖాస్తులు ఇప్పటికే ప్రారంభం అయ్యాయి. ఈ నెల 6వ తేది అంటే, సోమవారం ప్రారంభం కాగా, వచ్చే నెల.. ఫిబ్రవరి 28వ తేదీ వరకు కొనసాగుతాయని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ వివరించారు.
దరఖాస్తులు.. ఎంపిక విధానం ఇలా..తెలంగాణలోని మోడల్ స్కూల్లో ప్రవేశం పొందేందుకు దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నుంచి మాత్రమే చేసుకోవాలని ప్రిన్సిపాల్ తెలిపారు. ఇక సీట్ల విషయానికొస్తే.. పాఠశాలలో 6వ తరగతిలో 100 సీట్లు, 7వ తరగతి నుండి 10 తరగతులలో ఖాళీ సీట్లు భర్తీ అవుతాయన్నారు. ఎంపిక చేసే విధానం ప్రవేశ పరీక్షతోనే ఉంటుందన్నారు. ఈ పరీక్షలు ఏప్రిల్ 13వ తేదీన ఉంటుందన్నారు.

# రంగారెడ్డి జిల్లా కోర్టు గవర్నమెంట్ ప్లీడర్ రాజకుమార్ జన్మదిన వేడుకలు




**హయత్ నగర్ నీలగిరి వార్త (జనవరి 26):**
రంగారెడ్డి జిల్లా కోర్టు గవర్నమెంట్ ప్లీడర్ రాజకుమార్ జన్మదిన వేడుకలను బొడ్డు బిక్షపతి గౌడ్, అధ్యక్షులు హయత్ నగర్ కోర్టు , టీపీసీసీ లీగల్ సెల్ రంగారెడ్డి జిల్లా చైర్మన్ ఆధ్వర్యంలో గవర్నమెంట్ ప్లీడర్ రాజకుమార్ ఛాంబర్ లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బొడ్డు బిక్షపతి గౌడ్ మాట్లాడుతూ రాజకుమార్ గత కొన్ని ఏళ్ల నుండి న్యాయవాద వృత్తి లో ఎంతో కష్టపడుతూ మొదట న్యాయవాదుల పరస్పర సహకార సంఘం సభ్యునిగా ఎన్నికై తన పదవి కాలాన్ని దిగ్విజయంగా పూర్తి చేసుకొని రంగారెడ్డి జిల్లా గవర్నమెంట్ ప్లీడర్ గా ఎన్నికయ్యారు. భవిష్యత్ లో మరెన్నో అత్యున్నత పదవులు చేపట్టాలని భగ వంతుణ్ణి కోరుకున్నాని తెలిపారు.ఈ కార్యక్రమం లో కూరపాటి వెంకటేశ్వర్లు, సూరిగి మహేష్ కుమార్ గౌడ్, గ్యార సతీష్, బొడ్డు రమేష్ కుమార్, మంచర్ల విషు, రంగారెడ్డి జిల్లా డిఫెన్సె కౌన్సెల్ నారపాక సురేందర్, మంద శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిని చూసి ఓర్వలేకనే ధర్మారెడ్డి విమర్శలు...



## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్

**కూకట్ పల్లి జనవరి 25 నీలగిరి వార్త**
కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం లో చేసిన అభివృద్ధిని చూసి ఓర్వలేకనే పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి పై మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డి విమర్శలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ నడి కూడ మండల అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ విమర్శించారు. శనివారం రోజున మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి పై ధర్మారెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా శవయాత్ర, దిష్టిబొమ్మ దహనం కార్యక్రమం మండల ప్రధాన కార్యదర్శి డాక్టర్ మల్లాల్ రావుతో కలిసి ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బుర్ర దేవేందర్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను సక్రమంగా నిర్వహిస్తున్న క్రమంలో గ్రామ సభల్లో లబ్ధిదారులను ఎంపిక చేసే విధంగా పారదర్శకంగా చేస్తున్న తరుణంలో గ్రామసభల్లోకి బిఆర్ఎస్ కార్యకర్తలను పంపి గందరగోళం సృష్టిస్తున్నారని అన్నారు. నిజమైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందకుండా బిఆర్ఎస్ నాయకులు కుట్ర చేస్తున్నారని తెలిపారు. గత పదేళ్ల కాలంలో ఎమ్మెల్యేగా నియోజకవర్గానికి ధర్మారెడ్డి చేసింది ఏమీ లేదని, తన సొంత ఆస్తులు పెంచుకోవడం పైన దృష్టి పెట్టారన్నారు. అంకితభావంతో పనిచేస్తున్న ఎమ్మెల్యే రేవూరి పై అనిచిత వ్యాఖ్యలు సరికాదని తెలిపారు. రేవూరిపై అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదని, గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీని ప్రజలు ,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తరిమికొడుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# 15వ జాతీయ ఓటర్ల దినోత్సవము

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**
జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని కొండాపూర్ డివిజన్ పరిధిలో గల న్యూ బ్లూమ్ హై స్కూల్ సఫారీ నగర్ నందు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ కిరణ్ గారు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ పూలపల్లి వెంకటరమణ (విశ్రాంత డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్) విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ " భారత ఎన్నికల కమిషన్ వారు జనవరి 25ను 'జాతీయ ఓటర్ల దినోత్సవము'గా 2011వ సంవత్సరము నుండి ఒక నినాదంతో నిర్వహిస్తున్నారు. ఈ సంవత్సరం 'ఓటింగ్ వంటిది ఏదీ లేదు – నేను కచ్చితంగా ఓటు వేస్తాను' అనే నినాదంతో నిర్వహిస్తున్నారు. దేశవ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వ మరియు ప్రయివేటు పాఠశాలలు కళాశాలలో అవగాహన కార్యక్రమాలలో భాగంగా వక్తృత్వ, వ్యాస రచన, చిత్రలేఖనం పోటీలు అలాగే ర్యాలీలు నిర్వహిస్తుంటారు " అని అన్నారు. " జనవరి 1వ తేదీన, ఏప్రిల్ 1వ తేదీన, జూలై 1న మరియు అక్టోబరు 1వ తేదీల నాటికి 18 సంవత్సరముల వయసు నిండిన ప్రతి ఒక్క భారతీయ యువతీ, యువకులకు ఓటును నమోదు చేసుకునే అవకాశం కల్పించింది. ఎన్నికల సమయంలో మాత్రము ఎన్నికల నిర్వహణలో పాల్గొనేందుకు అవసరమైన 50 లక్షల పైచిలుకు సిబ్బంది యావత్తు ఎన్నికలు ముగిసే వరకు కమీషను అదుపాజ్ఞలలో ఉంటారు. ఎన్నికల కమీషనర్లను రాష్ట్రపతి నియమిస్తారు. పదవీకాలం ఆరు సంవత్సరాలు లేదా 65 సంవత్సరాల వయసు వచ్చే వరకు ఉంటుంది.
కమీషను కార్యకలాపాలు:




. రాజకీయ పార్టీలకు గుర్తింపు ఇవ్వడం, రద్దు చేయడం.
. ఎన్నికల ప్రణాళికను నిర్ణయించడం, ప్రకటించడం మరియు అమలు చేయడం.
. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అమలు చేయడం, అతిక్రమించిన వారిపై చర్యలు చేపట్టడం.
. స్వేచ్ఛగా, పారదర్శకంగా, నిష్పక్షపాతముగా ఎన్నికలు నిర్వహించడం .
. ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషనులను ప్రవేశ పెట్టడం.
. రాజకీయాలలో నేరస్థులను అడ్డుకోవడం.
. ఓటరు గుర్తింపు కార్డులను జారీ చేయడం.
. ఓటరు జాబితాలను కంప్యూటరైజ్డ్ చేయడం.
. 18 సంవత్సరముల వయసు నిండిన అందరికి ఓటుహక్కును కల్పించడం మొదలగునవి ." అని తెలిపారు.
ఈ సందర్భంగా అందరిచేత ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. "శ్రీ సుకుమార్ సేన్ మొదటి ఎన్నికల కమీషనరుగా పనిచేశారు. ప్రస్తుతం శ్రీ రాజీవ్ కుమార్ గారు 25వ భారత ఎన్నికల ప్రధాన కమీషనరుగా ఉన్నారు " అని అన్నారు.
ఈ సందర్భంగా పిల్లలచేత వీధులలో ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఫణికుమార్ సభ్యుడు బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత వారోత్సవాలలో వాహనదారులకు పలు సూచనలు చేసిన సీఐ అర్ సంతోష్




**కూకట్ పల్లి జనవరి 25 నీలగిరి వార్త**
ఆత్మకూరు మండల పరిధిలోని అన్ని గ్రామాల వాహనదారులకు స్థానిక సీఐ ఆర్ సంతోష్ రోడ్డు భద్రత వారోత్సవాలలో పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సిఐ సంతోష్ మాట్లాడుతూ రోడ్ సేఫ్టీ గురించి ప్రతి ఒక్క పౌరుడు తప్పనిసరిగా తెలుసుకోవాల్సిన బాధ్యత కలిగి ఉండాలని ఆయన అన్నారు. దేశంలో ప్రతి నిమిషానికి ఒక రోడ్డు ప్రమాదం జరుగుతుండగా ప్రతి మూడు నిమిషాలకు అదే రోడ్డు ప్రమాదంలో ఒకరు మృత్యువాత పడుతున్నారని సిఐ సంతోష్ తెలిపారు. ఎక్కువ శాతం అధిక వేగంతో రోడ్డుపై వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదం జరిగి ప్రాణ నష్టం జరుగుతుందని ఆయన అన్నారు. రోడ్డుపై వాహనాలు నడిపే ప్రతి ఒక్క వ్యక్తి రోడ్డు మద్యంతాగి డ్రైవింగ్ చేయడం పెద్ద నేరమని అలా చేయరాదని దానివల్ల ఆ కుటుంబం మొత్తం రోడ్డుపాలవుతుందని ఆయన సూచించారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత పాటించి తగిన సూచనలు తీసుకొని వాహనాలు నడపాలని ప్రతి ఒక్కరికి లైసెన్స్ తప్పనిసరి అని ఆయన అన్నారు .ఆత్మకూర్ సిఐ అర్ సంతోష్ ఎస్సై తిరుపతి పలువురు కానిస్టేబుల్స్ ఏఎస్ఐ మరియు ఆటో డ్రైవర్లు టూవీలర్ వాహన దారులు పలువురు వాహనదారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలు పాటించండి క్షేమంగా గమ్యాలకు చేరుకోండి




## వాహనదారులకు అవగాహన కలిగిస్తుందా నవాబు పెట్.ఎస్సై అరుణ్ కుమార్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**
వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంచుకోవాలని నవాబుపేట పోలీస్ స్టేషన్ ఎస్.ఐ అరుణ్ కుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని అర్కతల క్రస్ నుండి విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి.రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా ప్రజలకు వాహనదారులకు రహదారి భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ అరుణ్ కుమార్ మాట్లాడుతూ వాహనాలు నడిపేవారు 1) హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని 2) మద్యం సేవించి వాహనాలు నడపరాదని,3) త్రిబుల్ రైడింగ్ చేయరాదని,4) మైనర్ వారు వాహనాలు నడపరాదని,5) కార్లు నడిపేవారు సీటు బెల్ట్ ధరించాలని,6) రాంగ్ రూట్లో వాహనాలు నడపరాదని , ప్రజలందరూ ట్రాఫిక్ రూల్స్ పాటించి రోడ్డు ప్రమాదాలు, జరగకుండా జాగ్రత్త లు, తీసుకోవాలని తెలిపారు, ఈ నియమాలు పాటించని వారిపై చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో, విద్యార్థులు గ్రామ ప్రజలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు ,

# టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన మధు కుమార్ ఉప్పుటూరి



**శేరిలింగంపల్లి నీలగిరి వార్త :**
అలాగే రాబోయే రోజుల్లో యువజన కాంగ్రెస్ ఇంకా ఎన్నో కార్యక్రమాలు చేపడతామని మధు కుమార్ అన్నారు.రాబోయే లోకల్ బాడీ ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు బాగా క్రృషి చేసి పార్టీని మరియు అభ్యర్థుల విజయం కోసం పనిచేయాలన్నారు.అలాగే రాబోయే రోజుల్లో యువజన కాంగ్రెస్ నాయకులకు పార్టీ అండగా ఉంటూ ఇంకా ఎన్నో అవకాశాలు కల్పిస్తామని టి పి సి సి మహేష్ కుమార్ గౌడ్ అన్నారు.

# మన పొండేషన్ ఆధ్వర్యంలో ప్రముఖులకు కల్చరల్ అవార్డ్స్



**శేరలింగంపల్లి నీలగిరి వార్త**
నగరం లోని ప్రముఖ సాం సాంస్కృతిక సేవా సంస్థ మనపొండేషన్ ఆధ్వర్యంలో మన పొండేషన్ డైరక్టర్ డా. చక్రవర్తి ఆధ్వర్యం లో ఈ నెల 27 – 1 – 25 నాడు శ్రీ త్యాగరాయ గానసభ మెయిన్ హాల్ లో 76 వే రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా ప్రముఖులకు కల్చరల్ అవార్డ్స్ ఇవ్వాలని నిర్లాయించామని తెలిపారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా మాజీకేంద్ర మంత్రి డా. వేణు గోపాలాచారి జాతీయ బి.సి అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య హాజరు అవుతున్నారని డా. చక్రవర్తి తెలిపారు. సంస్థలో మరొకరైన స్వరశ్రీ డా. పెట్లు కొండల్ రావు మాట్లాడుతూ నగరం లోని ప్రముఖ గాయనీ గ్రామకుల చే సంగీతా విభావరి ఉ ంటుందని తెలిపారు ఇట్టి పోగ్రాం ను ప్రేక్షకులు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయగలరని కొ. ఆర్డినేటర్ డా. పెట్లు కొండల్‌రావు కోరారు.

# క్యాలెండర్ ఆవిష్కరణ



**హయత్ నగర్ నీలగిరి వార్త (జనవరి 26 ):**
హయత్ నగర్ డివిజన్ లోని లక్ష్మీ ప్రియ కాలనీకి చెందిన బి.యాదగిరి గౌడ్ స్థాపించిన లక్ష్మీ ప్రియ రియల్ ఎస్టేట్స్, మరియు లక్ష్మీ ప్రియ కన్‌స్ట్రక్షన్ అండ్ డెవలపర్స్ వారి అధ్వర్యంలో రూపొందించిన నూతన క్యాలెండర్ ను శనివారం హయత్ నగర్ సిఐ పల్సం నాగరాజు గౌడ్ చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ నాగరాజు గౌడ్ మాట్లాడుతూ.. నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ, స్థాపించిన అనతి కాలంలో కష్టమర్ల మన్నలను చూరగొని దిన దిన అభివృద్ధి చెందాలని అకాక్షించారు.

# ఆయా గ్రామ రైతులు రైతు భరోసా దరఖాస్తు చేసుకోవాలి

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట మండలం**



నవాబుపేట మండల కేంద్రంలోని ఏవో జ్యోతి ఆయా గ్రామాలలో రైతుల గురించి. మాట్లాడుతూ యాసంగి పెట్టుబడి కోసం కొత్తగా పట్టా పాస్ పుస్తకాలు పొందిన రైతువులు రైతు భరోసాకు దరఖాస్తు చేసుకోవాలని. ఏవో జ్యోతి తెలిపారు. 2025 జనవరి 1 వరకు కొత్తగా పట్టా పాస్ బుక్ తీసుకున్న రైతులు దరఖాస్తు అన్నారు రైతు భరోసా కోసం పట్టాదారు పాస్బుక్ లేదా డిజిటల్ సంతకంతో పూర్తయిన డాక్యుమెంట్లు ఆధార్ బ్యాంకు బుక్ జిరాక్స్ పత్రాలను తమ గ్రామాల క్లస్టర్ రైతు వేదికలోని అధికారులకు ఇవ్వాలి అన్నారు. ఈ అవకాశం రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# కాలమాని ఆవిష్కరణ



**అబ్దుల్లాపూర్ మెట్ నీలగిరి వార్త (జనవరి 26 ):**
హయత్ నగర్‌లోని లక్ష్మీ ప్రియ రియల్ ఎస్టేట్స్, మరియు లక్ష్మీ ప్రియ కన్‌స్ట్రక్షన్ అండ్ డెవలపర్స్ సంస్థ అధ్వర్యంలో రూపొందించిన నూతన కాలమాని ని శనివారం అబ్దుల్లాపూర్ మెట్ సిఐ అంజిరెడ్డి గౌడ్ చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించారు.

# జగన్మాత విశ్వజనని శ్రీ వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవ కార్యక్రమాలు

**ఐదురోజులపాటు వాసవి మాలధారణ కార్యక్రమం**

**జనవరి 30 వ తేది సాయంత్రం పట్టణంలో భారీ శోభాయాత్ర - నాసిక్ రామ్ డోల్ బృందం , కోలాట బృందాలతో పదివేల మందితో భారీ ఊరేగింపు**

నీలగిరి వార్త, సూర్యాపేట:-

జగన్మాత, విశ్వజనని, ఆర్యవైశ్యుల కులదైవం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా సూర్యాపేట వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం కమిటీ మరియు మాలధారణ ఉత్సవ కమిటీ ల ఆధ్వర్యంలో జనవరి నెల 27 వ తేది నుండి జనవరి 31 వరకు ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ కమిటీ చైర్మన్ సింగిరికొండ రవీందర్, కార్యదర్శి ఈగ వెంకటేశ్వర్లు తెలిపారు. శనివారం నాడు ఆలయం నందు జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సూర్యాపేట పట్టణంలో మొదటిసారి వాసవి మాలధారణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు.



ఆర్యవైశ్యులు పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఐదురోజులపాటు వాసవి మాల ధారణ ఉత్సవంలో ఆర్యవైశ్యులతో పాటు ఇతరులు కూడ పాల్గొనవచ్చని చెప్పారు. తొలిరోజు జనవరి 27 వ తేదిన మాలధారణ, వాసవి అమ్మవారికి అభిషేకం, 28 వ తేదిన అమ్మవారికి మహిళలచే కుంకుమార్చన, 29 వ తేది వాసవిమాతకు మహా అభిషేకం జరుగుతుందని అన్నారు.

అమ్మవారి శోభాయాత్ర

జనవరి 30 వ తేదిన సూర్యాపేట పట్టణంలో సాయంత్రం 4 గంటలకు అమ్మవారి శోభాయాత్ర పదివేల మందితో కన్నులపండువగా జరుగుతుందని చెప్పారు. ఈ శోభాయాత్ర లో నాసిక్ బృందం చే రామ్ డోల్ కార్యక్రమం , కోలాట,భజన బృందాలచే శోభాయాత్ర పట్టణ వీధులలో కన్నులపండువగా నిర్వహించబడుతుందని, ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యులతో పాటు ఇతరులు కూడా పెద్దసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు. జనవరి 31 వ తేదిన వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం నందు మూలవిరాట్ అమ్మవారికి మహాభిషేకం, నవగ్రహ కలశ స్థాపన, హెూమం, అమ్మవారికి ఒడిబియ్యం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొనాలని చెప్పారు. వాసవిమాల ధారణ చేసే వారికి ఇంటి వద్ద వసతి లేని వారికి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వసతి, భోజన సౌకర్యం కల్పిస్తామని చెప్పారు. ఉత్సవాల నిర్వహణకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమం నిర్వాహకులు కలకోట లక్ష్మయ్య, పబ్బతి వేణుమాధవ్, తోట శ్యామ్ ప్రసాద్, రాచకొండ శ్రీనివాస్, బిక్కుమళ్ల కృష్ణ, ఈగ దయాకర్, మీలా వంశీ, వెంపటి శభరినాధ్, తల్లాడ సోమయ్య, వంగవేటి రమేష్, గుండా శ్రీధర్, మంచాల శ్రీనివాస్, యామా సంతోష్, బజ్జూరి శ్రీనివాస్, తాళ్లపల్లి రామయ్య, గుమ్మడవెల్లి శ్యామ్ సుందర్, చిలుకల స్వాతి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ ఓటర్ దినోత్సవం



దేవరకొండ నీలగిరి వార్త

జాతీయ ఓటర్ దినోత్సవం పురస్కరించుకొని దేవరకొండ పట్టణంలోని మీనాక్షి సెంటర్ నుండి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీని ఆర్డిఓ రమణారెడ్డి ప్రారంభించగా పాఠశాల విద్యార్థులు విద్యార్థినిలు ప్లే కార్డ్స్ చేత భూని జాతీయ ఓటర్ దినోత్సవ వర్ధిల్లాలి అంటూ ర్యాలీ కొనసాగి బస్టాండ్ వద్ద మానవహారం చేసి ప్రతిజ్ఞ నిర్వహించారు ఈ కార్యక్రమంలో దేవరకొండ డివిజనల్ ఏ ఎస్ పి పి మౌనిక ,ఆర్డీవో రమణారెడ్డి, తాసిల్దార్ సంతోష్ కిరణ్ మున్సిపల్ కమిషనర్ సుదర్శన్,ఎన్నికల అధికారి ముబిన్ ,కృష్ణవేణి టాలెంట్ స్కూల్ కరస్పాండెంట్ రాజ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ అధికారులు ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రముఖ సిపిఎం నాయకుడు కాసాని ఐల్లయ్య మృతి



నీలగిరి వార్త భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

బ్యూరో.జనవరి 25

భద్రాద్రి కొత్తగుడెం జిల్లా సిపిఎం నాయకుడు కాసాని ఐల్లయ సుజాతనగర్ మండల వాస్తవ్యులు కొద్ది సేపటి క్రితం హార్ట్ స్ట్రోక్ తో కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రినందు నందు సుమారుగా 2.15.క్రితం మరణించారు రేపు అనగా జనువారు 26. అంత్యక్రియలు జరుగునని పార్టీ సభ్యులు సానుభూతి పరులు అన్ని వర్గాల ప్రజలు అంతిమ యాత్రల్లో పాల్గొనాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నారు సిపిఎం జిల్లా కర్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు తెలియాజేశారు...

## ప్రత్యేక మహిళా కారాగారంలో హక్కుల అంశంపై అవగాహన కార్యక్రమం

నర్సంపేట నీలగిరి వార్త.

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ వరంగల్, కార్యదర్శి యం.సాయికుమార్ అధ్యక్షతన నర్సంపేటలోని ప్రత్యేక మహిళా కారాగారంలో ఖైదీల హక్కులు అంశంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు న్యాయ సేవాధికార సంస్థ వరంగల్ చైర్ పర్సన్ వి.బి.నిర్మలా గీతాంబ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ "క్షణికావేశంలో తెలిసీ, తెలియక చేసిన తప్పులకు శిక్ష అనుభవిస్తున్న ఖైదీలు కారాగారంలో తమ తప్పులను గుర్తించి,




తిరిగి పునరావృతం చేయకుండా చూసుకోవాలని తెలిపారు. ఇప్పటికైనా తమ ప్రవర్తనలో మార్పు రావాలని, శిక్షాకాలం పూర్తయ్యాక సమాజంలో మంచి పేరును తెచ్చుకునేలా మారాలని తెలిపారు. ఖైదీలకు వారి హక్కులను వివరించారు. ఆర్థిక స్థోమత లేని వారికి ఉచిత న్యాయవాదిని తామే సమకూర్చి, న్యాయం జరిగేలా సహకరిస్తామని తెలిపారు. బెయిల్ వచ్చే నేరాల క్రింద అరెస్ట్ అయిన వారు సూరిటీలను సమకూర్చుకొని బెయిల్ పొందవచ్చునని తెలిపారు. విచారణలో ఉన్న ప్రతీ ఖైదీకి తమ కేసులను సత్వరం న్యాయంగా విచారణ చేసి పరిష్కరించాలని కోరే ప్రాథమిక హక్కు ఉంది అని తెలిపారు. ఖైదీలకు సమస్యలను చెప్పుకునే హక్కు, దానికి సరియైన పరిష్కారాన్ని పొందే హక్కు కలవని తెలిపారు. ఎటువంటి సమస్యలకైననూ న్యాయ సేవాధికార సంస్థ దృష్టికి తీసుకురావాలని, అందుకే ప్రతీనెలా ఖైదీల హక్కులకు భంగం కలగకుండా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా లీగల్ ఎయిడ్ కౌన్సిల్స్ ని సందర్శింపచేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి యం.సాయికుమార్, జైలు సూపరింటెండెంట్ కే.ఎన్.ఎస్. లక్ష్మి శృతి, నర్సంపేట న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు పుట్టపాక రవి, ఏజీపీ సంజయ్ కుమార్, జైల్ విజిట్ అడ్వకేట్ టి.సునీత పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం

**ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం ఆర్డీఓ గరిడే నరసింహారావు.**

**ప్రతి ఒక్కరూ ఓటు హక్కుని వినియోగించుకోవాలి తహాశీల్దార్ సునీతా ఎలిజబెత్.**




ముదిగొండ నీలగిరి వార్త జనవరి 25

ముదిగొండ మండల కేంద్రంలో తహశీల్దార్ ఆధ్వర్యంలో శనివా రం ఓటర్ల దినో త్సవాన్ని ఘనంగా నిర్వహిం చారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయిన రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ గరిడే నరసిం హారావు ఈ సం దర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధమని ప్రజాస్వామ్య వ్యవస్థలో పాలకులను నిర్దేశించేది ఓటరే అని అభివృద్ధి వైపు పయనించాలన్నా సరైన పాలకులను ఎన్నుకోవాలన్నా ఓటరు చేతిలోనే ఉంది స్థానిక సంస్థలు, అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో ప్రలోభాలకు గురికాకుండా ప్రతీ ఓటరు ఓటు హక్కు వినియోగించుకుంటే దేశ భవిష్యత్తు నిర్దేశించే అస్త్రం అవుతుందనీ అన్నారు జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం మండలంలోని ప్రభుత్వ పాఠశాల,కళాశాల విద్యార్థులకు ఓటు హక్కుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు అలాగే తహశీల్దార్ సునీతా ఎలిజబెత్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు అనంతరం ముదిగొండ బస్టాండ్ సెంటర్ వద్ద మానవ హారంగా ఏర్పడి యువతతో ఆర్డీఓ నరసింహారావు,తహసీల్దార్ సునీతా,కళాశాల ప్రిన్సిపాల్ వాసిరెడ్డి శ్రీనివాస్ ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది, బూత్ లెవెల్ ఆఫీసర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల హక్కులు హరించాలని చూస్తే ఊరుకునేది లేదు

**టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి**

నీలగిరి వార్త హుజూర్ నగర్

రైస్ మిల్ డ్రైవర్లు గతంలో సాధించుకున్న హక్కుల్ని హరించాలని ఏ యాజమాన్యం చూసినా సహించేది లేదని,అవసరమైతే మరో పోరాటానికి కార్మికులు సిద్ధంగా ఉండాలని టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి కోరారు. రైస్ మిల్లుల్లో పని చేసి డ్రైవర్ల వేతన అలవెన్సులు పెంచే విషయంలో గత సంవత్సరం 2024 అక్టోబర్ లో రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే అగ్రిమెంట్ పూర్తి అయినప్పటికి నేటికీ మూడు నెలలు అవుతున్న యాజమాన్యం పెంపుకు ముందుకు రాకపోవడం సరైనది కాదని, తక్షణమే కార్మికుల వేతన అలవేన్సులు ఈనాడు పెరుగుతున్న నిత్యవసర ధరలు కనుగుణంగా పెంచాలని,గతంలో కార్మికులు సాధించుకున్న హక్కులను హరించితే సహించబోమని,అవసరమైతే మరో పోరాటానికి కార్మికులు సిద్ధంగా ఉంటారని టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి శనివారం యాజమాన్యాన్ని హెచ్చరించారు. హుజూర్ నగర్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవన్‌లో శనివారం జాయింట్ చర్చలకి పిలవడం జరిగిందని, ఈ జాయింట్ చర్చల్లో ఒక్క టి ఎన్ టి యు సి కార్మికుల తరఫున పాల్గొనడంతో మిగతా కార్మిక



సంఘాలకు ఈ సమాచారం ఇవ్వడం లోపంతో మిగతా కార్మిక సంఘాలు రాకపోవడంతో ఈ నెల 28 తేదీన మంగళవారానికి వాయిదా పడ్డాయని మిల్లర్స్ యాజమాన్యం చెప్పటం జరిగిందని రోషపతి విలేకరులకు తెలిపారు.వచ్చే మంగళవారం 28వ, తేదీన జాయింట్ చర్చల్లో అన్ని కార్మిక సంఘాలు పాల్గొని కార్మికుల న్యాయమైన కోరికలు పరిష్కా రానికి ముందుకు రావాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయ కుడు సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు మండవ వెంకటేశ్వర్లు కోరారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పోలిశెట్టి లక్ష్మీ నరసింహారావు,గెల్లి అప్పారావు,కుక్కడపు అనిల్,ఓరుగంటి శ్రీను,నవీన్,రైస్ మిల్ డ్రైవర్ యూనియన్ అధ్యక్షుడు గుండెబోయిన వెంకన్న యాదవ్,కంకణాల రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఏకగ్రీవంగా ఎన్నికైన సూర్యపేట జిల్లా పాస్టర్స్ పెలోషిఫ్ కమిటీ




నీలగిరి వార్త, సూర్యాపేట:-

సూర్యాపేట జిల్లా కేంద్రం లోని మన్నా చర్చ్ నందు సూర్యాపేట జిల్లా పాస్టర్స్ పెలోషిఫ్ గౌరవ అధ్యక్షులు బిషప్ సి. హెచ్. సాల్మాన్ రాజు, సలహాదారులు రెవ. డా. పి. జాన్ మార్క్, రెవ. మిట్టగడుపుల హాజర్య, పాస్టర్ ఇంజమూరి గాబ్రియేల్, రెవ. జి. బాబు రావు, రెవ. వి. యెషయా, రెవ. స్వామి దాసు, రెవ.మీసా దేవసహాయం, రెవ. మేడి పాల్, రెవ. తలకప్పల సుధాకర్ ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా పాస్టర్స్ పెలోషిఫ్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. సూర్యాపేట నియోజకవర్గంలోని నాలుగు నియోజకవర్గలనుండి , 23 మండలాల దైవజనులు 250 మంది పాల్గొని విజయవంతం చేశారు. కమిటీ అధ్యక్షులు : రెవ.గడ్డం డేవిడ్ రాజు (హుజూర్నగర్ ), వర్కింగ్ ప్రెసిడెంట్ : బిషప్ దుర్గం ప్రభాకర్ (సూర్యాపేట), ఉపాధ్యక్షులు :రెవ జి. ఆర్. అబ్రాహాము (కోదాడ ), ప్రధాన కార్యదర్శి :బ్రదర్ వి. పి. దానియేలు (తుంగతుర్తి ),

కోశాధికారి : రెవ. రెమడాల రూబెన్ (సూర్యాపేట ), ఉపాధ్యక్షులు బ్రదర్ జాటోత్ డేవిడ్ రాజు,కమిటీ సభ్యులు ఉపాధ్యక్షులు రెవ.అన్నేపాక రవికాంత్, కార్య వర్గ సభ్యులు రెవ యం. వి. పీటర్,పాస్టర్ బి.జోసెఫ్, పాస్టర్ పి. సామెల్,సహా కార్యదర్శి పాస్టర్ మాతంగి నెహెమ్యా, పాస్టర్ యన్.రాజ్ కుమార్, బ్రదర్ బాబు రావు, రెవ. టి. సైమన్, రెవ ఏర్పుల క్రిస్టోఫర్, పాస్టర్ వి. పిలిఫ్ లను కమిటీ సభ్యులు గాను ఎన్నుకొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రెవ. జి. డేవిడ్ రాజు మాట్లాడుతూ నన్ను ఎన్నుకున్న పాస్టర్స్ అందరికి కృతజ్ఞతలు తెలుపుతూ క్రైస్తవుల అభివృద్ధి కొరకు అందరిని కలుపుకొని ముందుకేలతనని అన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట నియోజకవర్గం అధ్యక్షులు రెవ. జలగం జేమ్స్, రెవ. డా గుంటూరు శాంతాయ్య, రెవ. రాజబాబు,రెవ గుగులోతు బాలాజీ నాయక్,తలకప్పల దయాకర్, రెవ. ఉటుకూరి రాజు, పాస్టర్ పాతకోటి జాషువా, పాస్టర్ పెదపంగా ఆమోస్ పాస్టర్ పి. కోర్నెలి, బొజ్జ ప్రశాంత్ కుమార్, యల్క ప్రభాకర్, రెవ. టి. కిరణ్ బాబు, బానోత్ సుధాకర్,రెవ. పి.వి. బోయాజ్, పాస్టర్ పాతకోటి దేవదానం, ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన లబ్ధిదారులు ఆందోళన చెందవద్దు, ప్రతి ప్రతిపక్షాల మాటలు నమ్మి మోసపోవద్దు

**వర్ధన్నపేట ఎమ్మెల్యే అధికారి కేఆర్ నాగరాజు**

వర్ధన్నపేట నీలగిరి వార్త.

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పథకాల అమలులో భాగంగా లబ్ధిదారుల ఎంపిక కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సర్వేలో భాగంగా నేడు పర్వతగిరి మండల పరిధిలోని రావూరు గ్రామ ప్రజా పాలన గ్రామ సభ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈనెల 26 నుంచి రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోస, రైతు భరోస, నూతన రేషన్ కార్డుల పంపిణీ పథకాల లబ్ధిదారుల ఎంపిక కోసం అధికారులు సర్వే నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ క్రమంలో అధికారుల వద్ద ఉన్న జాబితాలో పేరు లేని పథకాలకు అర్హులైన లబ్ధిదారులను దరఖాస్తు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు. పథకాల కోసం దరఖాస్తు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని వెల్లడించారు. నేటి నుంచి నుంచి ఈ నెల 25 వరకు గ్రామ సభలు నిర్వహిస్తున్న తరుణంలో సభలలో సైతం దరఖాస్తు చేసుకోవచ్చని లబ్ధిదారులకు సూచించారు. దీనిపై అర్హులు ఏలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. ప్రజాధనం దుర్వినియోగం కాకుండా సాగుభూములకే రైతు భరోసా ఇవ్వడం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా మొదటి విడతలో అత్యంత నిరుపేదలకు ప్రాధాన్యతను ఇవ్వడం, భూమి లేకుండా ఉపాధి హామీ పనిచేసుకునే నిరుపేదలకు ఆర్థిక భరోసా ఇవ్వడం, గత పదేళ్లుగా రేషన్



కార్డుల కోసం ఎదురు చూస్తున్న లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు ఇవ్వడం లాంటి పథకాలు ప్రవేశ పెడుతున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని కొనియాడారు. గత ప్రభుత్వం పదేళ్లు అధికారంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని విమర్శించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఈవో వాసంతి ,ఎంపీడీవో శంకర్ నాయక్, ఎమ్మార్వో వెంకటస్వామి, ఎంపీఓ శ్రీనివాస్, గ్రామ పంచాయతీ సెక్రటరీ రాజు, ఫ్యాక్స్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు బొంపెల్లి దేవేందర్ రావు, వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు, మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్ నాయక్, మాజీ జడ్పీటీసీ బానోత్ సింగిలాల్, కమ్మగొని ప్రభాకర్ గౌడ్ గ్రామ పార్టీ అధ్యక్షుడు రవి, సీనియర్ నాయకులు రతన్ రావు, తో పాటు మండల గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కురుమ సంఘం అధ్యక్షుడిగా కుండే సత్తయ్య



గట్టుప్పల్ ,నీలగిరి వార్తా ప్రతినిధి, జనవరి

గట్టుప్పల్ కురుమ సంఘం అధ్యక్షునిగా కుండే సత్తయ్య విజయం సాధించారు. ఆ సంఘంలో జరిగిన ఎన్నికల్లో తన సమీప అభ్యర్థి కుండే వెంకటేష్ మీద 11 ఓట్ల మెజార్టీతో సత్తయ్య గెలిచారు. నూతనంగా ఎన్నికైన కుండేసత్తయ్యను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు కురుమ సంఘం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందడానికి అందరితో సమన్వయంగా పనిచేసే ముందుకు తీసుకు వెళ్తానని, అందరికీ అందుబాటులో ఉండి సంఘ అభివృద్ధి కోసం కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు.

## అన్ని అర్హతలు ఉన్నా అన్యాయం చేశారు

ఖమ్మం నీలగిరి వార్త బ్యూరోజనవరి 25 :

ఔట్సోర్సింగ్ పద్ధతిలో డ్రైవర్ పోస్ట్ కు అన్ని అర్హతలు ఉన్నా తనకు అన్యాయం చేశారని ఖమ్మంకు చెందిన రేగళ్ల యాదగిరి ఆవేదన వ్యక్తం చేశాడు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రేగళ్ల యాదగిరి మాట్లాడుతూ... సెప్టెంబర్ 19, 2024లో ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఔట్సోర్సింగ్ పద్ధతిలో డ్రైవర్ పోస్ట్ కు నోటిఫికేషన్ విడుదల చేశారు. డ్రైవర్ పోస్ట్ కు కావలసిన అన్ని అర్హతలు ఉన్న తనను కాకుండా హ్యాండీక్యాప్డ్ తో పెన్షన్ తీసుకుంటూ, తనకంటే పది సంవత్సరాల సీనియారిటీ తక్కువ, అదేవిధంగా తనకంటే తక్కువ వయస్సు గల షేక్ అక్బర్ ను అక్రమ పద్ధతిలో ఎంపిక చేసి తనకు అన్యాయం చేశారని రేగళ్ల యాదగిరి ఆరోపించాడు. ప్రభుత్వం మెడికల్ కళాశాల - ఖమ్మం ప్రిన్సిపాల్ కు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదన్నాడు. నోటిఫికేషన్ ప్రకారం అన్ని అర్హతలు ఉన్న తనకే డ్రైవర్ ఉద్యోగం వస్తుందని ఆవేదన వ్యక్తం చేశాడు. జిల్లా అధికారులు విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని వేడుకున్నాడు.



## మాజీ సిఎం కెసిఆర్ సోదరి మృతదేహానికి ఎంపీ రవిచంద్ర నివాళి



వరంగల్ నీలగిరి వార్త.

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు అక్క చీటి సకలమ్మ మృతి పట్ల రాజ్యసభ సభ్యులు వద్దిరాజు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.ఎంపీ రవిచంద్ర ఆమె మృతి వార్త తెలిసిన వెంటనే రాజ్యసభలో తన సహచర సభ్యులు దీవకొండ దామోదర్ రావుతో కలిసి మేడ్చల్ మండలం మునీరాబాద్ సుభిషి ఫారెస్ట్ ఏడ్జ్ విల్లాస్ వెళ్లి సకలమ్మ పార్థివదేహాన్ని సందర్శించి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.సకలమ్మ కుమారులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులను ఎంపీలు రవిచంద్ర, దామోదర్ రావులు పరామర్శించారు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు తదితర ప్రముఖులతో కలిసి రవిచంద్ర, దామోదర్ రావులు ఆమె అంతిమయాత్రలో పాల్గొని, అంత్యక్రియలకు హాజరై సకలమ్మ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు.

# ప్రజాస్వామ్యంలో ఓటు బలమైన ఆయుధం

**పాత కలెక్టరేట్ నుంచి పాత బస్టాండ్ వరకు ఓటర్ చైతన్య ర్యాలీ**

**శ్రీ భక్త రామదాసు కళాక్షేత్రంలో జాతీయ ఓటర్ దినోత్సవ వేడుకలు నిర్వహణ**



ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో జనవరి -25:

జిల్లాలో జాతీయ ఓటర్ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. శనివారం ఖమ్మం ప్రభుత్వ వైద్య కళాశాల (పాత కలెక్టరేట్) నుంచి పాత బస్టాండ్ వరకు ఓటు ప్రాముఖ్యత వివరిస్తూ ఓటర్ చైతన్య ర్యాలీ విజయవంతంగా జరిగింది. ర్యాలీ ముగింపు సందర్భంగా పాత బస్టాండ్ ఏరియాలో మానవ హారం నిర్వహించి ఓటు హక్కు గొప్పతనాన్ని అధికారులు వివరించారు.
అనంతరం శ్రీ భక్త రామదాసు కళాక్షేత్రంలో జాతీయ ఓటర్ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలలో సీనియర్ సిటిజెన్ల కు సన్మానం చేశారు. ఓటుహక్కు ప్రాముఖ్యతపై పాఠశాలల్లో నిర్వహించిన వ్యాసరచన పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి జిల్లా అధికారులు మెమెంటో, సర్టిఫికెట్లను అందచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవిబాబు, జిల్లా క్రీడలు, యువజన సంక్షేమ అధికారి సునీల్ రెడ్డి, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ రవికుమార్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# "ఓటును మించి ఏమీ లేదు, ఓటు మన చేతిలో వజ్రాయుధం "



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఏ వి వి జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కోడి మాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా యంత్రాంగం నిర్వహించిన 5వ జాతీయ ఓటర్ల దినోత్సవం ర్యాలీలో పెద్ద ఎత్తున ఏవీవీ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా బయోటెక్నాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ రాధిక కోడిమల శ్రీనివాసరావు పర్యవేక్షణలో వాలంటీర్లు ఓటర్లను చైతన్యపరిచే కార్యక్రమంలో" ఫ్లాష్ మాబ్ " ఓటర్ సింబల్స్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు రూపొందించిన ఓటర్ చైతన్య కరపత్రములను వరంగల్ జిల్లా వరంగల్ జిల్లా జడ్జి నిర్మల గీతాంబా జిల్లా కలెక్టర్ సత్య శారద అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి ఆవిష్కరించారు .ఈ సందర్భంగా కలెక్టర్ ఆహుతులను ఆకర్షించిన ఫ్లాష్ బాబు నిర్వహించిన వాలంటీర్లను పోగ్రామ్ అధికారులైన రాధిక కోడిమాల శ్రీనివాసరావు ని అభినందించారు ఈ సందర్భంగా కోడిమాల శ్రీనివాసరావు మాట్లాడుతూ 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం ర్యాలీ ముఖ్య ఉద్దేశం ప్రజల్ని చైతన్యపరిచి అత్యధికంగా "100% ఓటర్ నమోదు మరియు 100% ఓటుకు వినియోగం" ఓటును మించి ఏమీ లేదు ఓటు మన చేతిలో వజ్రాయుధం నినాదంతో ప్రజలను చైతన్య పరచడం ప్రపంచంలో అత్యధిక ఓటర్స్ ఉన్న దేశంగా సుమారు 99 కోట్ల మంది ఓటర్లుగా నమోదు అయ్యారని అతి త్వరలోనే కోటి జనాభా ఓటర్లుగా నమోదు అవుతారని ఇది నిజంగా అద్భుతమని అయితే మన ఓటు హక్కు చాలా ముఖ్యమని దీన్ని సరియైన రీతిలో మంచి అభ్యర్థిని ఎన్నుకున్నట్లయితే మనం దేశం అభివృద్ధి చెందిన దేశంగా మారుతుందని కాబట్టి నిజాయితీ, సేవాగుణం, మంచి వ్యక్తులను ఎన్నుకోవాలని తద్వారా సమాజము, దేశము అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రిన్సిపాల్ సంజీవ, అధ్యాపకురాలు డాక్టర్ ఎస్ అనిత, సీనియర్ వాలంటీర్లు రాకేష్ ,దివ్య ,ఎండి ఫయాజ్, దేవిశ్రీప్రసాద్, సాత్విక్, చిరంజీవి, రాజకుమార్, రాజశ్రీ, కరిష్మా, ఇందుమతి ,మన్మిత ,నికిత తదితరులు పాల్గొన్నారు.

# బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన అవగాహన సదస్సు




వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వ్యవసాయ మార్కెట్ యార్డులోని మినీ చాంబర్ కార్యాలయం నందు వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ అధ్యక్షులు బొమ్మినేని రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన విషయమై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. ఈ సదస్సులో పాల్గొనిన చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ వసుధ జిల్లా చైల్డ్ ఆఫీసర్ శ్రీమతి శ్రీదేవి లు మాట్లాడుతూ బాల కార్మికులను పరిశ్రమలలో, మిర్చి కల్లాలలో పనికి నియమించుకోవడం చట్ట విరుద్ధమని కార్మికుల పిల్లల బాల్యము పనిలోనే గడిచి వారి భవిష్యత్తుకు నష్టం కలుగుతున్నదని అందుకొరకు బాలలను కార్మికులుగా నియమించుకోకూడదని అలాంటి కార్మికుల బాలల కొరకు వారికి అర్థమయ్యే భాషలో ఒక ఉపాధ్యాయులను నియమించి వారికి ప్రాథమిక విద్య అవలంబించే అవకాశాలను కలిగించాలని అందుకు తగిన ఏర్పాట్లను వ్యాపారస్తులు అందరు కలిసి ఏర్పాటు చేసి ఉచిత భోజన సౌకర్యము కల్పించాలని కోరినారు. ఈ సదస్సులో మామునూరు ఏసిపి మాట్లాడుతూ భారత పౌరులకు రాజ్యాంగం కల్పించిన హక్కులను విధిగా పాటించాలని దినదినాభివృద్ధి చెందుతున్న రోడ్డు ప్రమాదాలలో జరుగుతున్న ఆకస్మిక మరణాలు అంగవైకల్యం నుండి భద్రత కొరకు రోడ్డు భద్రత నియమాలు విధిగా ప్రతి ఒక్కరు పాటించాలని సూచించారు. దీనికి స్పందించిన ఛాంబర్ అధ్యక్షులు పాల్గొనిన వ్యాపారస్తులు బాలల భవిష్యత్తు కోసము బావి భారతాన్ని తీర్చిదిద్దే కార్యక్రమంలో మన వంతు తోడ్పాటు అందించడానికి కార్మికుల పిల్లల కొరకు కావలసిన ప్రాథమిక విద్య అవలంబింపచేయడానికి తగిన చర్యలు తీసుకొని వ్యాపారస్తులగా మా కర్తవ్యాన్ని నిర్వహిస్తామని హామీ ఇచ్చినారు. ఇట్టి అవగాహన సదస్సులో మామునూరు ఏ.సి.పి తిరుపతి , ఆంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ ప్రివెన్షన్ యూనిట్ అధికారి శ్రీ వెంకన్న , సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఏనుమాముల ఆ సార్ రాఘవేంద్ర , మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి శ్రీమతి పోలెపాక నిర్మల ఛాంబర్ ఆఫ్ కామర్స్ గౌరవ ప్రధాన కార్యదర్శి మడూరి వేద ప్రకాష్ కోశాధికారి శ్రీ అల్లే సంపత్ కార్యవర్గ సభ్యులు కైలాస హరినాథ్ సలహాదారు శ్రీ వెల్ది చక్రధర్ చిల్లీస్ సెక్షన్ అధ్యక్షులు రాజేష్ .డి .కరాని ప్రతినిధి సామంతుల సాంబయ్య , కోల్డ్ స్టోరేజ్ సెక్షన్ ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి రాంగోపాల్ గౌరవ సభ్యులు ప్పాల్గొనినారు.

# నాలుగు నూతన పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి పకడ్బందీ ఏర్పాట్లు

**రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి నూతన పథకాల ప్రారంభ ఏర్పాట్లపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సి ఎస్**



ఖమ్మం నీలిగిరి వార్త బ్యూరో జనవరి 25

ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ, గ్రామ, వార్డు సభలను సమర్థవంతంగా నిర్వహించినందుకు అధికారులకు ముందుగా అభినందనలు తెలిపారు. గణతంత్ర దినోత్సవం నుంచి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్ల, నూతన రేషన్ కార్డుల జారీ పథకాలను లాంఛనంగా ప్రతి మండలంలో ఒక గ్రామంలో ప్రారంభించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. జనవరి 26న ఎంపిక చేసిన గ్రామాలలో మధ్యాహ్నం ఒంటి గంటకు నాలుగు పథకాలను అధికారికంగా ప్రారంభించాలని అన్నారు. మండల ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరగాలని, 4 పథకాలకు సంబంధించి సదరు గ్రామాల్లో అర్హులైన వారందరికీ లబ్ధి చేకూరేలా చూడాలని అన్నారు. నాలుగు నూతన పథకాల ప్రారంభోత్సవం లో అర్హులు మాత్రమే జాబితాలో ఉండేలా అప్రమత్తంగా ఉండాలని, గ్రామ సభలలో స్వీకరించిన నూతన దరఖాస్తులను సైతం పరిశీలించి అర్హులు ఉంటే రేపటి జాబితాలో చేర్చాలని అన్నారు. నాలుగు పథకాల ప్రారంభోత్సవం కోసం ఎంపిక చేసిన గ్రామాలలో నిర్వహించిన గ్రామసభలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులకు పంపి, క్షేత్రస్థాయి విచారణ చేయాలని, ఆ దరఖాస్తులలో అర్హులు ఉంటే పేర్లు నమోదు చేసి ఆదివారం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పథకాలను సంబంధిత లబ్ధిదారులకు వర్తింపజేయాలని అన్నారు.
ప్రతి మండలంలో నాలుగు పథకాల ప్రారంభోత్సవం కోసం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని, ఎక్కడ ఎటువంటి గందరగోళం జరిగేందుకు వీలు లేదని, ప్రభుత్వ పథకాలు అర్హులైన చివరి లబ్ధిదారుడు వరకు చేరతాయనే విశ్వాసాన్ని ప్రజలలో కల్పించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ, ప్రతి మండలంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు పథకాలు అమలు తప్పనిసరిగా ప్రారంభం కావాలని అన్నారు. ఈ వీడియో సమావేశంలో డి.ఆర్.డి.ఓ. సన్యాసయ్య, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ జి. శ్రీలత, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

**ప్రమాదాలకు దూరంగా ఉండాలి.**

**రాష్ట్ర అటవీ, పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ.**



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

రోడ్డు భద్రతా నియమాలను పాటించి ప్రమాదాలకు దూరంగా ఉండాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవా దాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు.
జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం సందర్భంగా శని వారం వరంగల్ పోలీసు శాఖ ఆధ్వర్యంలో వరంగల్ నగరంలోని పోచమ్మ మైదాన్ నుంచి భద్రకాళి దేవా లయం ఆర్చి వరకు నిర్వహించిన రెండు కిలోమీటర్ల ద్విచక్ర వాహన ర్యాలీని వరంగల్ పొలిసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝూతో కలిసి మంత్రి ప్రారంభించారు. స్వయంగా మంత్రి కొండా సురేఖ ద్విచక్ర వాహనాన్ని నడి పారు. ఈ సందర్భంగా వర్కింగ్ జర్నలిస్టులకు హెల్మెట్ లను మంత్రి అందచేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి సురేఖ జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా రోడ్డు భద్రతా నియమాలయాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ రోడ్డుపై ప్రయాణించేటప్పుడు ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ను తప్పకుండా ధరించాలని, మద్యం సేవించి వాహనాలను నడపవద్దని, వాహనం నడిపే క్రమంలో సీట్ బెల్ట్ ధరించాలని, ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటిం చాలని తెలియచేశారు. ప్రమాదాలు ఎక్కువ శాతం ప్రజల నిర్లక్ష్యంతోనే జరుగుతాయని, వాటిని తగ్గించేందుకు ప్రతి వాహనదరుడు కృషిచేయాలని సూచించారు. ప్రమాదాలకు గురై మృత్యువాత పడుతున్న వారు నిండు ప్రాణాలను కోల్పోతుండగా, వారి కుటుంబాలకు కూడా తీరని నష్టం కలుగుతున్నదని అన్నారు. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, చిన్నచిన్న సరదాలకు పోయి నిర్లక్ష్యంతో వాహనాలు నడిపి ప్రమాదాల బారిన పడి తల్లిదండ్రులకు తీరని శోకం మిగిల్చవద్దని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఎంజిఎం సూపరింటెం డెంట్ డాక్టర్ మురళి, నెహ్రు యువకేంద్ర అధికారి అన్వేష్, వరంగల్ ఏసిపి నందిరాం నాయక్, సీఐలు తుమ్మ గోపి, షుకుర్, మండల పరశురాములు, పోలీస్ శాఖ సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతా అవేర్నెస్ ప్రోగ్రాంలో పాల్గొన్న కాకతీయ మెడికల్ కళాశాల వైద్య విద్యార్థులు



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

రోడ్డు భద్రతా మాసంలో భాగంగా, వరంగల్ సబ్ డివిజన్ పోలీసులు వరంగల్ జిల్లా పోచమ్మమైదాన్ లో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అటవీ పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, ఎంజీఎం సూపరిండెంట్ హాజరయ్యారు. వరంగల్ ఏసిపి నందిరాంనాయక్, ట్రాఫిక్ ఏసిపి సత్యనారాయణ లు ముఖ్య అతిథులకు స్వాగతం పలికారు. కార్యక్రమం అనంతరం వరంగల్ ట్రాఫిక్ సీఐ రామకృష్ణ, మట్టేవాడ సీఐ గోపి లు మాట్లాడుతూ, కార్యక్రమానికి హాజరైన ముఖ్య అతిథులకు కృతజ్ఞతలు తెలుపుతూ, మెడికల్ కళాశాల విద్యార్థులకు, యువకులకు రోడ్డు భద్రతా అవేర్నెస్ గురించి వివరించారు. వరంగల్ సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో ముఖ్య అతిథి మంత్రి కొండా సురేఖ చేతుల మీదుగా వరంగల్ తూర్పు జర్నలిస్టులకు హెల్మెట్ లు అందించారు. అనంతరం నిర్వహించిన బైక్ ర్యాలిలో హెల్మెట్ ధరించి, కేఎంసి డాక్టర్లు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాకతీయ మెడికల్ కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్న వైద్య విద్యార్థినులు వర్షిత, అముక్త, భవ్య, యశస్విని, సిరి చందన, అక్షయ, పూజిత, విహారిక, నికిత తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి స్కూల్ ఆఫ్ రైజింగ్ ఇండియా

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల నరేందర్ నగర్ (గుడి బడి)ఎంపిక పట్ల భారతీయ జనతా పార్టీ జిల్లా హర్షం వ్యక్తం చేస్తుంది కేంద్ర ప్రభుత్వ విద్యపై ప్రత్యేక దృష్టితో విద్య ద్వారా వ్యక్తి నిర్మాణం తద్వారా జాతి నిర్మాణం జరిగి సౌశీల్యవంతమైన భారత్ కోసం జాతి జీవనంలో నీతి నిజాయితీ అసమానతలు లేని సమాజ నిర్మాణం కోసం విద్యార్థులకు ప్రాథమిక స్థాయిలోనే నాణ్యమైన విద్య అందించడానికి భవిష్యత్ తరాలు నైపుణ్య వృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టింది ఈ పథకంలో ఎంపికైన పాఠశాలకు ఐదు సంవత్సరాల కాలంలో ఒక కోటి రూపాయల మౌలిక వసతుల కోసం విద్యార్థుల మేధోసంపతి పెంపుకు కృషి పెంపొందించడం కోసం ఈ కోటి రూపాయలను ఐదు సంవత్సరాలలో ఖర్చు చేస్తుంది ప్రతి సంవత్సరానికి 20 లక్షలు వీటిలో ప్రతి విద్యార్థిని జిల్లాలోని విజ్ఞాన విహారయాత్రకు తీసుకెళ్తుంది ఏకరూప దుస్తులను పాఠ్యపుస్తకాలను ఉ చితంగా అందిస్తుంది. సైన్స్ మ్యాథ్స్ లాబరేటరీలను ఏర్పాటు చేస్తుంది విద్యార్థుల క్రమశిక్షణ కోసం ఎన్సీసీ ని ఏర్పాటు చేస్తుంది ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థులకు ఉ పకార వేతనాలు అందిస్తుంది రుచికరమైన పౌష్టికమైన భోజనం అందిస్తుంది డిజిటల్ క్లాసుల రూమ్ లు లాబరేటరీలు ఏర్పాటు చేస్తుంది విద్యార్థులు వీటిని సద్వినియోగం చేసుకొని విద్యార్థులు భావి భారతంలో ఉ త్తమ పౌరులుగా పారిశ్రామికవేత్తలుగా వాణిద్యవేత్తలుగా యువతను ప్రేరేపించే విధంగా నిలవాలని భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా పిలుపునిస్తుంది మీ



ప్రాంతంలో పాఠశాలను ఎంపికకు కృషిచేసిన పాఠశాల ప్రధానోపాధ్యాయుని ఉపాధ్యాయులకు ఉపాధ్యాయుల బృందానికి బిజెపి కృతజ్ఞతలు తెలియజేస్తుంది ఈ పథకానికి మంజూరు చేసిన కేంద్ర హెచ్ఆర్డి మంత్రి దేవేంద్ర ప్రధాన్ గారికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి వరంగల్ జిల్లా భారతీయ జనతా పార్టీ ధన్యవాదాలు తెలియజేస్తుంది డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ద్వారా అటల్ దిక్కరింగ్ ల్యాబ్ ల కోసం పది లక్షల రూపాయల నిధులను కూడా అనేక పాఠశాలకు మంజూరు చేసింది రాష్ట్ర ప్రభుత్వం పీఎం శ్రీ ఎంపికైన పాఠశాలకు కూడా నిర్వహణ నిధులు ప్రతి ఏటా ఇచ్చినట్టుగానే ఈ విద్యా సంవత్సరం కూడా ఇవ్వాలని వరంగల్ భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుంది
ఈ పత్రిక విలేకరుల సమావేశంలో సీనియర్ నాయకులు సముద్రాల పరమేశ్వర్, జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, జిల్లా ఉపాధ్యక్షులు ఏర్కుల రఘున్నారెడ్డి, గడ్డల కుమార్ యాదవ్, ఎస్సీ మోర్చ జిల్లా అధ్యక్షులు పోలేపాక మార్టిన్ లూథర్, నాయకులు సిద్దోజు శ్రీనివాస్, చింతం రాజు ,కోట సతీష్,కందుకూరి శ్రీనివాస్,బొడ్డు రాకేశ్, మామిడాల సతీష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వరంగల్ తూర్పు మహిళా డిగ్రీ కళాశాలను సందర్శించిన మంత్రి




వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

రంగశాయిపేట లోని వరంగల్ తూర్పు సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలను మంత్రి కొండా సురేఖ సందర్శించి, ముం దుగా కళాశాలలోని వంటశాలను తనిఖీ చేశారు. తర్వాత విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో మాట్లాడుతూ చదువు మంచి భవిష్యత్తుకు మార్గ నిర్దేశం చేస్తుందని, ఉన్నతమైన స్థానాల్లో నిలబెడుతుందని, స్వశక్తితో జీవించే ఆత్మస్థైర్యం కలిగిస్తుందని, విద్యార్థులు సుహృద్భావ పోటీ తత్వాన్ని అలవర్చుకుని చదువు కోవాలని, సెల్ ఫోన్స్ కు దూరంగా ఉండాలని విలువైన సమయాన్ని చదువు కోసం వెచ్చించి మీరు కలలుగన్న మంచి జీవితాన్ని సొంతం చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు స్వేచ్ఛగా వారి ఆలోచనలను తల్లిదండ్రులతో, అధ్యాపకులతో పంచుకునే అవకాశం ఈ తరానికి ఉ ందని , కాబట్టి వారికి నచ్చిన కోర్సును ఎంచుకొని బాగా చదువుకోవాలని తెలిపారు. కళాశాలకు సొంతభవనం లేనందున భవనం ఏర్పాటు కోసం భూమి కేటాయించి భవన నిర్మాణం ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటానని తెలియజేశారు. కలెక్టర్ సత్య శారద విద్యార్థులతో ముచ్చటించి మంచి వాతావరణంలో చదువుకొన సాగిస్తున్నారని విద్యా మంచి భోజనం లభిస్తుందని ,మంచి ఆలోచనలు భవిష్యత్తుపై అవగాహన విద్యార్థులు కలిగి ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో 42వ డివిజన్ కార్పొరేటర్ చందన పూర్ణచందర్ గారు ఎమ్మార్వో బి .నాగేశ్వరరావు మల్టీ జోనల్ వన్ ఆఫీసర్ అలివేలు సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ భాగ్యలక్ష్మి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి. రాధిక అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో పత్రిక సమావేశం



**ఏర్పాటు చేసి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్**

ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో జనవరి 25

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది కాలంలోనే అనేక సంక్షేమ పథకాలను ప్రజా రంజక పాలన అందిస్తున్న ప్రభుత్వంపై కొంతమంది బురదజల్లే కార్యక్రమాలు చేస్తున్నారు ఈరోజు వారందరికీ జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయం నుంచి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ గా చెపుతున్న కాంగ్రెస్ పార్టీ ఏడాది కాలం లోనే అనేక సంక్షేమ పథకాలను అమలుపరిచిన ఘనత కాంగ్రెస్ పార్టీ దేనని గత బిఆర్ఎస్ ప్రభుత్వం లక్షల కోట్లు అప్పులు చేసి కష్టాన్ని దివాలా పరిస్థితి తీసుకెళ్లి ఈరోజు రాష్ట్రాన్ని పదేళ్ల పరిపాలనలో పూర్తిగా ధ్వంసం చేసినారు ఆ ధ్వంసకాండ నుంచి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ప్రజలకు సంక్షేమ పథకాలు ఇచ్చుకుంటూ మీరు అప్పులకు ప్రతినెల వడ్డీలు చెల్లిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడుపుకుంటూ ప్రజలకు పథకాలు అందించుకుంటూ ముందుకు నడుస్తుంది అలాంటి ప్రభుత్వంపై టిఆర్ఎస్ నాయకులు ద్వంద వైఖరితో మాట్లాడడం గ్రామసభల్లో ప్రజలను రెచ్చగొట్టడం ప్రజలకు సంక్షేమ పథకాలు అనకొండ చేయడం అనేక గందరగోళాలని సృష్టిస్తున్నారు తస్మాత్ జాగ్రత్త మీ అందరికీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ప్రజలు బుద్ధి చెప్పారు అయినా మీరు మారట్లేదు ఇకనైనా ఇలాంటి చిల్లర రాజకీయాలు మానేసి ప్రజలకు ఏం కావాలో ప్రజలకు ఏం అవసరమో తెలుసుకొని మెలగాలని హితవు పలికారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు గారు మాట్లాడుతూ... రాష్ట్ర పరిస్థితిని పదేళ్ల పరిపాలనలో అతలాకుతలం చేసే ఆర్థికంగా దెబ్బతీసే రాష్ట్రాన్ని దోచుకు తిన్న టిఆర్ఎస్ నాయకులు ఈరోజు కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న సంక్షేమ పథకాలను రాష్ట్ర అభివృద్ధిని చూసి మింగుడు పడక కారు కూతలు కూస్తున్నారు తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరించినారు...ఈ కార్యక్రమంలో వీరితో పాటు సభ్యులు, సెల్ జిల్లా అద్యక్షులు,కామేపల్లి చైర్మన్ పుచ్చకాయల వీరభద్రం, మహిళా, సేవాదళ్, మైనారిటీ జిల్లా అధ్యక్షులు కొత్తా సీతారాములు, దొబ్బల సౌజన్య, సయ్యద్ గౌస్,సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు,జిల్లా %×% వర్కింగ్ ప్రెసిడెంట్ %వీ% పాషా, జిల్లాసెల్ ఉపాధ్యక్షులు గజ్జి సూర్యనారాయణ, సెల్ అధ్యక్షులు నరాల నరేష్,బాణాల లక్ష్మణ్,పర్వత శ్రీనివాస్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న నాలుగు సెల్ ఫోన్లను అందజేసిన సీఐ మురళీ

**సంతోషం వ్యక్తం చేసిన బాధితులు**



ముదిగొండ నీలగిరి వార్త జనవరి 25

ముదిగొండ మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ లో శనివారం బాధితులు పోగొట్టుకున్న 4 మొబైల్ ఫోన్లను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పట్టుకొని బాధితులకు అందజేసినట్లు సీఐ మురళీ తెలిపారు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేశారన్నారు వారికి తిరిగి అందజేసినట్లు పోలీసులు తెలిపారు ఈ సందర్భంగా బాధితులు పోలీసులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించాలి

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. శ్రీజ**

**జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ప్రతి ఎన్నికల్లో నిర్భయంగా ఓటు వేస్తామని ఓటర్ల ప్రతిజ్ఞ**




ఖమ్మం నీలగిరి వార్త బ్యూరోజనవరి -25

ఎన్నికలలో ఓటు హక్కుని ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా వినియోగించుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు. శనివారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు.జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని భారత ఎన్నికల కమీషన్ సీఈఓ అందించిన సందేశాన్ని ప్రొజెక్టర్ ద్వారా ప్రదర్శించారు. ఈ సందర్భంగా అందరితో ఓటు హక్కు వినియోగం సంబంధించిన ప్రతిజ్ఞ చేయించారు.

ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, మన దేశంలో కులం, మతం, ప్రాంతం, వర్గం, భాష, పేదరికం, ధనికులు అనే అంతరం లేకుండా అందరికీ సమానంగా ఓటు హక్కును కల్పించడం జరిగిందని అన్నారు. ఓటు ప్రాముఖ్యతను మరింత బలోపేతంగా ప్రజల్లోకి తీసుకెళ్లే దిశగా జాతీయ ఓటర్ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని, మనమంతా ప్రతిసారి ఎన్నికల్లో ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు వేయాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో మాదిగలకు 12శాతం రిజర్వేషన్లు కల్పించాలి



ఖమ్మం నీలగిరి వార్త బ్యూరోజనవరి 25 :

తెలంగాణలో మాదిగల జనాభా ప్రకారం 12 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, జిల్లాల వారీగా వర్గీకరణ చేపట్టాలని మాదిగ జేఏసి వ్యవస్థాపక అధ్యక్షులు పిడమర్తి రవి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మేము ఎస్సీ వర్గీకరణ 7శాతం గల కృష్ణ మాదిగ డిమాండ్ కు పూర్తిగా వ్యతిరేకం అన్నారు.

ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శనివారం మాదిగ జేఏసీ, ఎస్సీ ఉప కులాల సంఘ నాయకులతో కలిసి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పిడమర్తి రవి మాట్లాడుతూ... మందకృష్ణ మాదిగ పాత చింతకాయ పచ్చడి లాగా 1994 లో ఉన్న డిమాండ్ కు మూడు దశాబ్దాల కాలం తర్వాత డిమాండ్ కు ఎంతో వ్యత్యాసం ఉందని విమర్శించారు. మాదిగ జేఏసీ డిమాండ్ ప్రకారం తెలంగాణ మాదిగలకు 12 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, జిల్లాల వారిగా వర్గీకరణ జరగాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేస్తున్నాం అన్నారు. మహబూబ్ నగర్ లో ఎస్సీలో 90 శాతం మాదిగలు ఉన్నారని, వరంగల్, నల్గొండ, కరీంనగర్, ఖమ్మం, రంగారెడ్డి లలో 20శాతం, మిగతా జిల్లాల్లో మాలల కంటే మాదిగలు అధికంగా ఉన్నారని అన్నారు. 90శాతం ఉన్న మాదిగలకు 7 శాతం రిజర్వేషన్లు, 10 శాతం ఉన్న మాలలకు 6శాతం. కృష్ణ మాదిగ వర్గీకరణ వల్ల మాలలకు లాభం కలుగుతుందన్నారు.

**మాదిగలను మోసం చేసింది బిజెపి పార్టీ**

సికింద్రాబాద్ పెవిలియన్ గ్రౌండ్లో మోడీ మీటింగ్ పెట్టి పార్లమెంట్లో చట్టం చేస్తానని మోసం చేసిండు. ఇంతలో సుప్రీంకోర్టు తీర్పు వచ్చింది. అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలలో బిజెపికి ఓట్లు వేయించుకున్న మోడీని పార్లమెంట్ లో చట్టం చేయాలని కృష్ణ మాదిగ బిజెపిని ఎందుకు డిమాండ్ చేయడం లేదన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాలలో ఎక్కడా వర్గీకరణ ఎందుకు అమలు జరగడంలేదని నిలదీశారు. హైదరాబాద్ డప్పుల మోతకు వచ్చేది ఎమ్మార్పీఎస్ ముసుగులోని బిజెపి, ఆర్ఎస్ఎస్, బీఆర్ఎస్ వాళ్లేనని విమర్శించారు. వర్గీకరణ రావద్దని కోరుకునే వారిలో కృష్ణ మాదిగ, వివేక్ లు ఉన్నారన్నారు. కృష్ణ మాదిగ ఉద్యమం మొత్తం బిజెపి కోసం, వివేక ఉద్యమం కేవలం మంత్రి పదవి కోసమేనని దుయ్యబట్టారు. కృష్ణ మాదిగ ఈ వర్గీకరణ ఉద్యమాన్ని మరో 4 యేండ్లు నడిపి వచ్చే ఎలక్షన్లలో బిజెపికి ఓట్లు వేయించి బిజెపిని అధికారంలోకి తీసుకురావడమే ఆయన లక్ష్యంగా పనిచేస్తున్నాడని విమర్శించారు. 30 ఏళ్ల ఉద్యమంలో మాదిగలకు ఒరిగిందేమీ లేదన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి ని ఒప్పించి వర్గీకరణ చేద్దాం రా..

సుప్రీం తీర్పుకు వెంటనే వర్గీకరణను అమలు చేస్తానని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వర్గీకరణ అమలుతో పాటు 30 ఏళ్లుగా నష్టపోయిన మాదిగల అభివృద్ధి కోసం ఆయనను కన్విన్స్ చేసి ఇందిరమ్మ ఇండ్లు, డబుల్ బెడ్రూమ్ లు, లోన్లు, ఉద్యోగాలు ఇప్పించాలని కోరారు. అదేవిధంగా ఫిబ్రవరి 2న హైదరాబాద్ ఆర్ట్స్ కళాశాలలో విద్యార్థి యువగర్జన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో మాదిగ జేఏసీ రాష్ట్ర నాయకులు మట్టి గురుమూర్తి, మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు కొరిపల్లి శ్రీనివాస్, దక్కలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కర్నే రామారావు, బుడగ జంగం రాష్ట్ర అధ్యక్షులు మోటం సైదులు, తెలంగాణ మాదిగ పోరాట సంఘం ఎల్ వెంకటేశ్వర్లు, చర్మకారుల అధ్యక్షురాలు ఇటికల లత, వడ్డెర సంఘం నాయకులు బత్తుల నగేష్, రాయల రాంబాబు, విజయ్ కుమార్, గద్దల వేణుబాబు, మేకల సత్యనారాయణ, మురళి, కనకపూడి వీరస్వామి, కొండపల్లి మధు, నంద్రు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## లక్షల డప్పులు వేల గొంతుల కార్యక్రమం అవగాహన సదస్సు

**ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షురాలు గుండె సుహాసిని మాదిగ..**



భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో జరగబోయే లక్ష ల డప్పులు వేల గొంతుల కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఈరోజు, బడబుడగ జంగాలా కాలనీలో అవగాహన సదస్సు నిర్వహించిన ఎమ్మార్పీఎస్ మరియు ఎంఎస్పిపి నాయకులు. గౌరవ ఎమ్మార్పీఎస్ మంద కృష్ణ మాదిగ తల పెట్టిన సాంస్కృతిక కార్యక్రమం విజయవంతం చేయాలని ఈ కార్యక్రమంలొ ప్రతిఒక్కరు ఫిబ్రవరి 7న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలొ బడబుడగ జంగం జిల్లా అధికార ప్రతినిధి తూరపాటి కోటయ్య మరియు యువకులు మహిళలు ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బొక్కా రాంబాబు , కనుకు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ ప్రజల మనసులను జయించిన భారత్

**ప్రపంచానికి ఆరాధ్యుడు బుద్ధుడు**

**ధర్మబద్ధుడైన అంబేద్కర్ డు బుద్ధుడిని గౌరవించాడు**

**సమరసతా వేదిక రాష్ట్ర కన్వీనర్ అప్పాల ప్రసాద్**



ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి, జనవరి 25:

ప్రపంచ దేశాలు ఇతర దేశాలపై దండెత్తి శత్రు దేశాలుగా పేరొందగా, ప్రపంచ దేశాల ప్రజల మనసులను జయించిన ఘనత ఒక్క భారత్ కే దక్కిందని సామాజిక సమరసతా వేదిక రాష్ట్ర కన్వీనర్ అప్పాల ప్రసాద్ అన్నారు. సామాజిక సమరసతా వేదిక ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం స్థానిక టీటీడీ కల్యాణ మండపంలో అహల్య భాయి హొల్కర్ త్రీ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా సమతా మూర్తుల క్యాలెండర్ ను ప్రసాద్ ఆవిష్కరించారు. అనంతరం వేదిక రాష్ట్ర కార్యదర్శి జైపాల్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ స్వామి వివేకానంద ప్రపంచ దేశాలలో మానవత్వాన్ని ప్రబోధించి భారతదేశ కీర్తిని చాటారన్నారు. ధర్మాన్ని నిర్మాణం చేసి ప్రపంచ దేశాలలో ప్రబోధించి తిరిగి వస్తూ నాలుగు వేల మంది శిష్యులను భారతదేశానికి తీసుకు వచ్చిన ఘనత వివేకానంద స్వామికి దక్కిందన్నారు. కులం కంటే మానవత్వమే మిన్నగా భావించిన వివేకానందుని కన్న భారతదేశం ప్రపంచ దేశాలకు మార్గదర్శకంగా నిలిచిందన్నారు. వివేకానంద స్వామి గురువు రామకృష్ణ పరమహంస కలియుగ అవతార పురుషుడని అభివర్ణించారు. ధర్మబద్ధుడైన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విదేశీ భావజాలాల నుంచి వచ్చిన మత, కమ్యూనిజం సిద్ధాంతాలను తిరస్కరించి బుద్ధుడిని గౌరవించాడన్నారు. భారతదేశానికి భారత రాజ్యాంగం ద్వారా వెలుగులు జ్ఞానాన్ని అందించిన ఘనత డ్రాఫ్టింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కే దక్కిందన్నారు. అంబేద్కర్ను సామాజిక క్రాంతి విప్లవకారుడిగా ప్రసాద్ పేర్కొన్నారు ప్రపంచ దేశాలకు బుద్ధుడు ఆరాధ్యుడని పేర్కొన్నారు. కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు పదివేల భాషలు మూడు వేల కులాలు కలిగిన దేశం భిన్నత్వంలో ఏకత్వం అని భారతదేశం చాటిందన్నారు. 8 ఏళ్ల వయసులో వేదాలు చదివేందుకు 3000 కిలోమీటర్ల దూరంలోకాల హిమాలయాలకు వెళ్లి అక్కడ శిష్యరికం చేసి దేశమంతటా ధర్మాన్ని ప్రబోధించి ఆనాటి చండాలనుడిని పాదాలను స్పృశించిన ఘనత ఆదిశంకరాచార్యులకే దక్కిందన్నారు. దేశంలో బాలికలకు విద్య నేర్పించిన మొదటి ఉపాధ్యాయులను సావిత్రిబాయి పూలే అని వారి దంపతులు సమాజానికి చేసిన సేవలు మరువరానిదన్నారు. రామానుజచార్యులు, బసవేశ్వరుడు, సంత్ రవిదాస్, పోతులూరి వీరబ్రహ్మం, సంత్ సేవాలాల్, దయానంద సరస్వతి, సంతు గార్డె బాబా, భాగ్యరెడ్డి వర్మ, కొమరం భీమ్, బాబు జగజ్జీవన్ రామ్ లాంటి మహనీయులను కన్న భారతదేశం ప్రపంచ దేశాలకు ఆదర్శనీయంగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మ ప్రచారకర్త రామకృష్ణారెడ్డి, సామాజిక సమరసతా వేదిక జిల్లా అధ్యక్షులు బోయినపల్లి కోటిరెడ్డి, కార్యదర్శి ఎలమంచిలి మధు, ఉపాధ్యక్షులు తీగ రాములు, దొండపాటి శ్రీనివాస్, గౌరవాధ్యక్షులు కుంచపు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఏఈఆర్ఓగా ప్రశంసాపత్రం అందుకున్న వరంగల్ తహసీల్దార్ మహమ్మద్ ఇక్బాల్

**వరంగల్ మండలానికి అత్యధికంగా నాలుగు అవార్డులు**



వరంగల్ బ్యూరో నిలగిరి వార్త.

15వ జాతీయ ఓటర్ దినోత్సవం పురస్కరించుకొని వరంగల్ ఐఎంఏ హాల్లో ఓటర్ల అవగాహన సదస్సు నిర్వహించారు వరంగల్ జిల్లా అధికారులు. 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా, ఓటరు నమోదులో, గత ఎన్నికలలో విశేషంగా కృషి చేసిన ఉద్యోగులను ఎంపిక చేసి, అవార్డులను ప్రదానం చేశారు వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద దేవి. ఇందులో భాగంగా వరంగల్ తహసిల్దారు అసిస్టెంట్ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ (ఏఈఆర్ఓ) గా వ్యవహరిస్తున్న లివరంగల్ తహసిల్దార్ మహమ్మద్ ఇక్బాల్ కు, "ఉత్తమ ఏఈఆర్ఓ" గా ప్రశంసాపత్రం అందచేశారు వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదదేవి.వరంగల్ మండలానికి అవార్డుల పంట 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా, ఓటరు నమోదులో, గత ఎన్నికలలో విశేషంగా కృషి చేసిన వరంగల్ తహసీల్దార్, అసిస్టెంట్ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ (ఏఈఆర్ఓ) మహమ్మద్ ఇక్బాల్ తో పాటు, కార్యాలయంలో పనిచేస్తున్న జూనియర్ అసిస్టెంట్లు గద్దల రాజు, గూడెం శ్రీనివాస్, మహేందర్ కి కూడా ప్రశంస పత్రాలు అందజేశారు జిల్లా కలెక్టర్ సత్యశారదా దేవి. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా, ఇచ్చిన అవార్డుల్లో అత్యధికంగా వరంగల్ తహసిల్దార్ కార్యాలయం నుండే ఎంపికవడం గమనార్హం.

## నకిలీ నోట్లను విక్రయిస్తున్న ముఠా అరెస్టు




వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఒక లక్షకు నాలుగు రెట్లు అధికంగా నకిలీ నోట్లు అందజేస్తామని నకిలీ నోట్ల విక్రయాలకు పాల్పడతున్న ఎనిమిది మంది ముఠా సభ్యులను కేయూసి పోలీసులు అరెస్టు అరెస్టు చేసారు. వీరి నుండి భారీ మొత్తంలో అసలు నోట్లు 38లక్షల 84వేల రూపాయలతో పాటు, 21లక్షల రూపాయల నకిలీ నోట్లు, నకిలీ నోట్ల ముద్రణకు అవరమైన తెల్లకాగితాలు, ఒక కారు, ఆటో,తొమ్మిది సెల్‌ఫోన్ల పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.పోలీసులు అరెస్టు చేసిన వారిలో: 1) మణికాల కృష్ణ,57 సంవత్సరాలు, గ్రామం మోరంపల్లి బంజర గ్రామం, బూర్గంపాడు మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, 2) ఎర్రగొల్ల శ్రీనివాస్ 36 సంవత్సరాలు,కేశవాపూర్ గ్రామం, ఎల్కతుర్తి మండలం, హనుమకొండ జిల్లా 3) బిజిని వేముల వెంకటయ్య,57 సంవత్సరాలు, కుర్వపేట, వేల్పునూరు గ్రామం, కర్నూలు జిల్లా,4) దరావ్సోత్ శ్రీను,45 సంవత్సరాలు,నక్రిపేట తండా బుర్గాంపాడ్ మండల్, భద్రాద్రి కొఠాగుడెం జిల్లా, 5) తేజావత్ శివ,34 సంవత్సరాలు, నక్రిపేట తండ బూర్గంపాడు మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, 6) గుగ్లోత్ వీరన్న,26 సంవత్సరాలు, ముకమామిడి గ్రామం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ముల్కలపల్లి మండలం 7) ఉడుతా మల్లేష్, 26 సంవత్సరాలు, , ,కేశవాపూర్ గ్రామం, ఎల్కతుర్తి మండలం, హనుమకొండ జిల్లా. 8) ఎర్రగొల్ల అజయ్, 25 సంవత్సరాలు, పెద్దపాపయ్యపల్లి గ్రామం, హుజూరాబాద్ మండలం ఇప్పుడు ఎల్కతుర్తి మండలం కేశవాపూర్ గ్రామం, హనుమకొండ జిల్లాకు చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. ఈ అరెస్టుకు సంబంధించి వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝా వివరాలను వెల్లడిస్తూ పోలీసులు అరెస్టు చేసిన ప్రధాన నిందితుడు మణికాల కృష్ణ గొర్రెల వ్యాపారం నిర్వహించేవాడు. ఈ వ్యాపారం ద్వారా నిందితుడికి వచ్చే అదాయం తన అవసరాలకు సరిపోకపోవడంతో సులభంగా డబ్బు సంపాదించాలని ఓ స్కెచ్ వేసాడు. ఈ ప్లాన్‌లో భాగంగా నిందితుడు ప్రధానంగా గొర్రెల వ్యాపారం ద్వారా పరిచమయిన వ్యక్తులతో తనకు అడవిలో డబ్బులతో కూడిన డ్రమ్ము దొరికిందని అందులోని డబ్బు వినియోగిస్తే తన కుటుంబంలో ఆరోగ్య సమస్యలు లేదా ఇతర సమస్యలుఎదురౌవుతున్నాయని నమ్మించేవాడు. తనకు ఎవరైన ఒక లక్ష రూపాలు ఇస్తే వారికి అ డ్రమ్ములోని డబ్బు రెండిరతలు ఇస్తానని, అలాగే ఒక లక్ష ఇస్తే నాలుగు రెట్లు అధికంగా నకిలీ నొట్లను ఇస్తానని నమ్మించేవాడు. ఇదే తరహాలో నిందితుడు రెండవ నిందితుడ్కెన హనుమకొండ జిల్లా కేశవాపూర్ గ్రామానికి చెందిన ఎర్రగొల్ల శ్రీనివాస్‌తో పరిచయం కావడంతో ప్రధాన నిందితుడు శ్రీనివాస్ వద్ద తాను అనుకున్న ప్లాన్‌ను అమలు చేసాడు. ప్లానులో భాగంగా పాల్వంచ అడవిలో ముందుగా అసలు, నకిలీ రూపాయల నోట్లతో భద్రపర్చిన డ్రమ్ము నుండి అసలు ఐదు వందల రూపాయాల నొట్ల కట్టను ప్రధాన నిందితుడు శ్రీనివాస్‌కు చూపించడంతో అవి అసలు నోట్లని నమ్మిన శ్రీనివాస్ పదిలక్షల అసలు నోట్లగాను ఇరువై లక్షల రూపాయలు అలాగే ఐదు లక్షల అసలు నోట్లకు ఇరువై లక్షల రూపాయల నకిలీ నోట్లు మార్పిడి చేసుకొనేందుకు నిందితుల ఇద్దరి మద్య అంగీకారం కుదిరింది. కాని తనకు డబ్బును హనుమకొండకు తీసుక వచ్చి అందజేస్తేనే నేను ఈ ఒప్పందానికి అంగీకరిస్తానని నిందితుడ్కెన శ్రీనివాస్ ప్రధాన నిందితుడుకి షరతు పెట్టడంతో ఇందుకు ప్రధాన నిందితుడు అంగీకరించినాడు. నిందితుల ఇద్దరు మధ్య జరిగిన ఒప్పందం ప్రకారం ప్రధాన నిందితుడు ప్రస్తుతం అరెస్టు చేసిన మరో నలుగురు నిందితులతో కారులో నిన్నటి రోజున కేయూసి అవుటర్ రింగ్‌రోడ్డుపై పెగడపల్లి క్రాడ్ రోడ్డ వద్దకు చేరుకోగా అప్పటికే అక్కడే వున్న శ్రీనివాస్ మరో ఇద్దరు నిందితులతో కల్సి అసలు డబ్బుతో పాటు నకిలీ నోట్లను మార్పిడి చేసుకుంటున్న తరుణంలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసులకు నిందితులు అనుమానస్పదంగా కనిపించడంతో పోలీసులు ఈ ముఠా సభ్యులందరిని అదుపులోకి తీసుకొని వారి వద్ద వున్న బ్యాగులు, కారులో తనీఖీ చేయడంతో పెద్ద మొత్తంలో అసలు నగదుతో పాటు, నకిలీ నోట్లతో పాటు నకిలీ నోట్ల ముద్రణకు అవసరమైన తెల్లకాగితాలను గుర్తించిన పోలీసులు వారిని అదుపులోని తీసుకోని విచారించగా నిందితులందరు నేరాన్ని అంగీకరించారు. ప్రధాన నిందితుడు ఇదే తరహాలో మరో మిత్రుడి తో కల్సి తెల్ల కాగితాలపై ఐదు వందల రూపాయల నోటు ముద్రించి పలు మార్లు విక్రయిస్తూ పోలీసులకు చిక్కడంతో సత్తుపల్లి, వి.యం.బంజర,లక్ష్మీదేవి పేట పోలీస్ స్టేషన్‌ల్లో ప్రధాన నిందితుడిపై కేసులు నమోదు అయ్యాయి.నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కబరిచిన ఏసిపి దేవేందర్ రెడ్డి, కేయూసి ఇన్స్‌స్పెక్టర్ రవి కుమార్, ఎస్.ఐ మాధవ్, హెడ్‌కానిస్టేబుల్ నర్సింగ్ రావు, కానిస్టేబుళ్ళు శ్యాంరాజు, సంజీవ్, సంపత్, హోంగార్డ్ రాజేందర్‌లను పోలీస్ కమిషనర్ అభినందించారు.

## గవర్నర్ చేతుల మీదుగా ఉత్తమ ఎలక్టోరల్ అవార్డు అందుకున్న ఏసీపీ జితేందర్ రెడ్డి



నీలగిరి వార్త ప్రతినిధి, జనవరి 25:

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో సార్వత్రిక ఎన్నికల విధులు నిర్వహించినందుకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ జితేందర్ రెడ్డిని జాతీయ ఎన్నికల సంఘం ఉత్తమ ఎలక్టరల్ అవార్డుకు ఎంపిక చేసింది. ఈ అవార్డును జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని హైదరాబాద్ రవీంద్రభారతిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా ఉత్తమ ఎలక్టోరల్ అవార్డు ను ఏసీపీ అందుకున్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర పోలీస్ డిజిపి జితేందర్ వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఏసీపీ కి అభిందనలు తెలిపారు.

## మాజీ కార్పొరేటర్ కుటుంబాన్ని పరామర్శించిన వరంగల్ కాంగ్రెస్ గ్రేటర్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

శనివారము వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని శివనగర్ ప్రాంతంకు చెందిన మాజీ కార్పొరేటర్ కామిశెట్టి కోటేశ్వరమ్ భర్త ఇటీవల మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల.

## విశాలాంధ్ర పత్రిక 2025 క్యాలెండర్ ఆవిష్కరణ



ముదిగొండ నీలగిరి వార్త జనవరి 25

పత్రిక రంగంలో ప్రత్యేక గుర్తింపు పొందిన విశాలాంధ్ర 2025 క్యాలెండర్ ను, స్థానిక పోలీస్ స్టేషన్‌లో సీఐ మురళి, తహశీల్దార్ ఎమ్మార్వో సునీత ఎలిజిబిత్, ఆఫీస్ లలో క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అనతి కాలం లో విశాలాంధ్ర పత్రిక అందరికి అందుబాటులోకి వచ్చి పాఠకుల మన్ననలను పొందిందని, ఎప్పటికప్పుడు వార్తలను సేకరించి ప్రత్యేక ఎడిషన్లు, క్లిప్పింగ్స్ ఆన్లైన్ ద్వారా పంపుతూ ప్రజలకు,అధికారులకు దగ్గరైదని కొనియాడారు. ఈ కార్యక్రమం లో విశాలాంధ్ర విలేఖరి కటారి క్రాంతి కుమార్, సీనియర్ అసిస్టెంట్ నాగలక్ష్మి, ఆర్ ఐ వహీద్, జూనియర్ అసిస్టెంట్లు, జానీ, అబ్బాస్, కరుణ, నాగులు మీరా, రమాదేవి, సిబ్బంది, జానీ, పాల్గొన్నారు.

## లక్ష 50 వేల రూపాయలు విరాళం



భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

గుడివాడ వాస్తవ్యులు సర్వసూరి శాస్త్రి రామలక్ష్మి దంపతులు స్వామివారి అన్నదాన నిమిత్తం లక్ష ,50 వేల రూపాయలు విరాళముగా అందించారు.

## 250 మీటర్ల భారీ జాతీయజెండాతో ప్రదర్శన




భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ కొప్పుల మురళీ ఆధ్వర్యంలో... ఈరోజు ఉదయం 250 మీటర్ల భారీ జాతీయ జెండాతో నన్నపునేని మోహన్ పాఠశాల విద్యార్థులచే పట్టణంలోని ప్రదర్శన ర్యాలీ నిర్వహించారు.